
WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 193 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | మంగళవారం 8 జులై 2025 | వెల : 2-00



## టెక్‌తో నేరగాళ్లకు చెక్



- విస్తృతంగా సీసీ కెమెరాల వినియోగం
- క్రైమ్ హాట్‌స్పాట్‌ల వద్ద అమర్చండి
- ప్రైవేటు సీసీ కెమెరాలతోనూ పోలీసింగ్
- అవసరమైతే నిబంధనలు మార్చండి
- ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్‌చైన్ టెక్నాలజీ
- రియల్ టైమ్ గవర్నెన్స్ సమీక్షలో సీఎం చంద్రబాబు
- క్వాంటమ్‌పై అధ్యయనానికి ఐటీ శాఖకు ఆదేశం
- నేడు బెంగళూరుకు లోకేశ్.. ఐటీ ప్రతినిధులతో భేటీ
- రియల్ టైమ్ గవర్నెన్స్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**స్వర్ణసాగరం అమరావతి**

ఆధునిక సాంకేతికసాయంతో నేరగాళ్లకు చెక్ పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రాన్ని నేరరహితంగా మార్చాలన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని గరిష్ఠంగా ఉపయోగించాలని... ఈ విషయంలో దేశానికే మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. సోమవారం అమరావతిలోని సచివాలయంలో రియల్‌టైమ్ గవర్నెన్స్‌పై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో సీసీ కెమెరాల సాయంతో నిరంతర నిఘా పెట్టి నేరాలను అదుపు చేయాలని చెప్పారు. దీనికోసం ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజీని కూడా తీసుకోవాలని... దీనికి అనుగుణంగా నిబంధనలు మార్చేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నేరస్థుల ఆచూకీ కోసం ప్రైవేటు వ్యక్తులు, సంస్థల సీసీటీవీ ఫుటేజీని పోలీసు విభాగం వినియోగించుకునేలా ఉండాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సీసీ కెమెరాల నిరంతర నిఘాతో శాంతిభద్రతల పర్యవేక్షణ సులువవుతుందని పేర్కొన్నారు. - మిగతా3లో



### జనాభా లెక్కలు.. వెబ్ పోర్టల్ ద్వారా స్వీయ గణన

- జన గణన కోసం ఈసారి కొత్తగా వెబ్ పోర్టల్
- దేశవ్యాప్తంగా జనాభా లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే.
- దేశవ్యాప్తంగా తొలిసారి డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కలు
- జనాభా లెక్కల ప్రక్రియను ఆధునీకరించేందుకు డిజిటల్ సెన్సెస్

## సవాళ్లకు సై అంటేనే..



- జీవితంలో ఎదుగుదల సాధ్యం
- తొలిసారి ఓడిన మంగళగిరిలోనే భారీ మెజారిటీతో గెలిచాను
- విద్యా శాఖ మంత్రి పదవిని ఒక సవాల్‌గా స్వీకరించా: లోకేశ్
- నెల్లూరులో వీఆర్ స్కూల్ ప్రారంభం
- నేను చదివిన స్కూలు కన్నా బాగుంది
- రాష్ట్రమంతా నియోజకవర్గానికి ఒక్కటైనా ఇలాంటి స్కూలు ఏర్పాటు చేస్తాం
- ఏడాదిలోపు మంగళగిరిలో: మంత్రి

**స్వర్ణసాగరం నెల్లూరు**

విద్యార్థులు తమకు ఎదురైన సవాళ్లను ఎదుర్కొన్నపుడే జీవితంలో పైకి ఎదుగుతారని మంత్రి లోకేశ్ అన్నారు. మంత్రి నారాయణ నేతృత్వంలో నెల్లూరులో ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న వీఆర్ మున్సిపల్ కార్పొరేషన్ స్కూలును సోమవారం లోకేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సవాళ్లను స్వీకరిస్తేనే ఫలితం ఉంటుందని, అందుకు తన జీవితాన్నే ఉదాహరణగా వివరించారు. "మంగళగిరి నియోజకవర్గంలో 1980ల్లో ఎప్పుడో ఒకసారి తప్ప తెలుగుదేశం గెలిచింది లేదు. అలాంటి నియోజకవర్గాన్ని ఎంచుకొని పోటీ చేశాను. తొలి ఎన్నికల్లో ఓడిపోయాను. మొన్నటి ఎన్నికల్లో ఎవరూ సాధించనంత భారీ మెజారిటీతో గెలిచాను. ఐదేళ్ల పాటు రేయింబవళ్లు ఆ నియోజకవర్గ ప్రజల కోసం పని చేయడమే ఇందుకు కారణం. విద్యాశాఖ మంత్రి పదవి కూడా ఒక సవాల్‌గానే స్వీకరించాను. అందరూ వద్దన్నారు. **ఉపాధ్యాయ సంఘాలను సంతృప్తి పరచడం కష్టమన్నారు.** - మిగతా3లో

## అక్కడికెళ్లి ఏం చేస్తావు జగన్



- మళ్లీ ఒదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారు
- డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారు
- ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా?
- ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు ప్రజలకు సహాయం చేస్తున్నారు



### అవును.. నేను పాక్ ఆర్మీ ఏజెంట్‌నే

- ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహావూర్ హుస్సేన్
- పాకిస్తాన్ ఆర్మీకి అత్యంత విశ్వసనీయమైన ఏజెంట్‌గానూ తాను పనిచేశా
- ముంబై ఉగ్రదాడుల కేసులో అమెరికా నుంచి అప్పగింత మీద వచ్చిన రాణా..
- తాను, తన మిత్రుడు డేవిడ్ హెడ్లీతో కలిసి లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ ద్వారా పలు శిక్షణా శిబిరాల్లో పాల్గొన్నట్టు వెల్లడి



## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

- పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశం
- ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదు
- 'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు
- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

## నెలాఖరులోగా మార్కెట్ యార్డులు, దేవాలయ కమిటీలను భర్తీచేస్తాం!

- పనిచేసే వారికే పదవులు ఇస్తాం, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తిలేదు
- ఎంతోమంది కార్యకర్తల త్యాగాల ఫలితమే ఈరోజు మన అధికారం
- నిర్ణయాల్లో తప్పులుంటే సరిదిద్దుకుంటాం... వినడానికి సిద్ధంగా ఉన్నాం
- నెల్లురు ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్



**స్వర్ణసాగరం నెల్లూరు**

తెలుగుదేశం పార్టీలో పనిచేసే వారికి, కష్టపడేవారికే పదవులు ఇస్తాం, ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తిలేదు, కేడర్ ను బలోపేతం చేసేందుకు కార్యక్రమాలు రూపొందిస్తున్నాం. గతంలో మాదిరి మరోసారి నష్టపోవడానికి సిద్ధంగా లేం, 4నెలలకోసారి యావత్ కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... గతంలో జరిగిన పొరపాటు మళ్లీ జరగనీయద్దు, తప్పులు జరిగితే సరిదిద్దుకుంటాం. చంద్రబాబు కూడా చెబితే వింటారు, నాలుగోసారి సిఎం అయినా వినడానికి సిద్ధంగా ఉన్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు ఈ నెలాఖరులోగా ఎఎంసిలు, దేవాలయ కమిటీలు పూర్తిచేస్తాం. కోటిమంది సభ్యులుగల అతిపెద్ద కుటుంబం అని అన్నారు తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకుంటామని కార్యకర్త అధినేత అని ఎవరికి ఏ కష్టం వచ్చినా నాకు చెప్పవచ్చునని వారికి తోడుగా ఉంటానని నారా లోకేష్ అన్నారు రాష్ట్రంలో 30 ఏళ్ల పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండే విధంగా మనమందరము ఐకమత్యంతో కష్టపడి - మిగతా3లో

# జనాభా లెక్కలు.. వెబ్ పోర్టల్ ద్వారా స్వీయ గణన

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది నుంచి దేశవ్యాప్తంగా జనాభా లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. జన గణన కోసం ఈసారి కొత్తగా వెబ్ పోర్టల్ ఆవిష్కరిస్తున్నారు. అయితే ఆ పోర్టల్ ద్వార పౌరులు స్వయంగా జనగణనలో పాల్గొనవచ్చు. రెండు దశల్లో జరిగే జనాభా లెక్కింపులో ఆ ప్రక్రియ అందుబాటులో ఉండనున్నది. దేశవ్యాప్తంగా తొలిసారి డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కలు జరగనున్నాయి. ఆండ్రాయిడ్, యాపిల్ ఫోన్లలో మొబైల్ అప్లికేషన్స్ ద్వారా లెక్కింపు అధికారులు పౌరుల డేటాను సేకరించనున్నారని అధికారులు తెలిపారు. దేశంలో తొలిసారి స్వీయ గణను విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు. దీని కోసం ప్రత్యేకమైన వెబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేశామన్నారు. రెండు దశల లెక్కింపులో స్వీయ గణన ఉంటుంది. హౌజింగ్ సెన్సెస్, పాపులేషన్ ఎన్యుమరేషన్ వేళ ఆ డిజిటల్ ప్రక్రియ అందుబాటులో ఉండనున్నది. జనాభా లెక్కల ప్రక్రియను ఆధునీకరించేందుకు డిజిటల్ సెన్సెస్ నిర్వహించనున్నారు. టెక్నాలజీ ద్వారా తొలిసారి డేటాను సేకరించనున్నారు. దాన్ని ఎలక్ట్రానిక్ పద్ధతిలో సెంట్రల్ సర్వర్‌కు చేరవేస్తారు. దీని వల్ల జనాభా లెక్కలకు చెందిన సమగ్ర డేటా తొందరగా అందుబాటులోకి వస్తుందని ఓ అధికారి తెలిపారు. డేటా సెక్యూర్టీ కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. డేటా సేకరణ, ట్రాన్స్‌మిషన్, స్టోరేజ్ వేళ ఎటువంటి భద్రతా లోపం జరగకుండా చూస్తున్నారు. హౌజ్‌లిస్టింగ్, హౌజింగ్ డేటాను ఏప్రిల్ ఒకటి, 2026 నుంచి సేకరించనున్నారు. ఆ తర్వాత రెండో దశ ఫిబ్రవరి 1, 2027న ప్రారంభం అవుతుంది. రెండో దశలో జనాభా గణన జరుగుతుంది. వచ్చే ఏడాది సేకరించబోయే జనాభా లెక్కల్లో కులగణన కూడా జరగనున్నట్లు అధికారులు చెప్పారు. దేశంలో జనాభా లెక్కలు



చేపట్టడం ఇది 16వ సారి అవుతుంది. స్వాతంత్ర్యం తర్వాత 8వ సారి లెక్కిస్తున్నారు. జూన్ 16వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. జన గణన కోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మూడు అంచెల విధానాన్ని అవలంబిస్తున్నారు. ప్రతిదశలో జాతీయ శిక్షకుడు, మాస్టర్ శిక్షకుడు, ఫీల్డ్ ట్రైనర్ ఉంటారు. ఫీల్డ్ ట్రైనర్లు సుమారు 34 లక్షల మంది ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇస్తాడు. జనాభా లెక్కల వేళ కౌంట్ మళ్లీ జరగకుండా ఉండేందుకు ప్రతి బ్లాక్‌కు ఓ ఎన్యుమరేటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సెన్సస్ కమీషనర్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తెలిపారు. జిల్లాలు, సబ్ జిల్లాలు, తహసిల్, తాలూకాలు, పోలీస్ స్టేషన్ల యూనిట్లను ఏర్పాటు చేసిన మూడు నెలల తర్వాత సెన్సెస్ ప్రక్రియ మొదలవుతుందని ఆయన తెలిపారు.

# లగేజీ ప్యాక్ చేసుకున్నాం..
# సీజేఐ నివాసం ఖాళీ చేస్తున్నాం

న్యూఢిల్లీ: మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ తనకు కేటాయించిన అధికారిక బంగ్లాను ఇంకా ఖాళీ చేయలేదు. కాలపరిమితి దాటినా ఆయన ఆ ఇంటి నుంచి వెళ్లిపోవడం లేదు. దీంతో విసుగెత్తిన సుప్రీంకోర్టు.. రెండు రోజుల క్రితం కేంద్రానికి లేఖ రాసింది. మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్‌పై విమర్శలు రావడంతో ఆయన స్పందించారు. ఇంట్లో ఉన్న లగేజీ మొత్తం ప్యాక్ చేసుకున్నామని, త్వరలోనే భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి మరో ప్రభుత్వ కిరాయి ఇంటికి వెళ్లనున్నట్లు చెప్పారు. చంద్రచూడ్ భార్య కల్పన కాగా, ఆ జంటకు ఇద్దరు కూతుళు ఉన్నారు. ఆ ఇద్దరూ దివ్యాంగులే. అయితే సీజేఐగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి న్యూఢిల్లీలోని కృష్ణ మీనన్ మార్గ్ 5లో ఆయన నివాసం ఉంటున్నారు. తనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాలో ఎందుకు ఎక్కువ సమయం ఉండాల్సి వస్తుందో డీవై చంద్రచూడ్ చెప్పారు. ప్రస్తుతం ఆ ఇంట్లో ఉన్న లగేజీని ప్యాకప్ చేశామని, కొంత లగేజీ కొత్త ఇంటికి తరలించామని, కొంత స్టోర్‌రూమ్‌లో ఉందన్నారు. సీజేఐ డీవై చంద్రచూడ్ 2024, నవంబర్ 8వ తేదీన రిటైర్ అయ్యారు. బంగ్లా ఎక్స్‌టెషన్ గురించి పలుమార్లు ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. అయితే తన కూతుళ్లు దివ్యాంగులని, వాళ్లు ఎప్పుడూ వీల్‌చైయిర్‌లో ఉంటారని, వాళ్ల ఆరోగ్యం దృష్ట్యా .. బంగ్లా ఖాళీ చేయడం ఆలస్యం అయ్యిందన్నారు. కూతుళ్లు ప్రియాంకా, మహి.. వింత వ్యాధితో బాధపడుతున్నారని, వాళ్ల అవసరాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయని, కూతుళ్లు ఇద్దరికీ నిమలైన్ మయోపథి అనే వ్యాధి ఉందని, జన్యుపరమైన ఆ వ్యాధి వల్ల వాళ్ల ఎముక మాంసం దెబ్బతింటుందన్నారు. ఇంట్లో ఉన్నప్పుడు వాళ్లకు చాలా ఉన్నత ప్రమాణాలతో ట్రీట్మెంట్ ఇవ్వాల్సి ఉంటుందని, ప్రత్యేకమైన నర్సులు వాళ్లను చూసుకుంటారని, కూతుళ్లకు అనువైన రీతిలో ఉండే ఇంటి కోసం వెతికామని, కానీ ఢిల్లీలో అలాంటి ఇళ్లు దొరకడం లేదని, ఇద్దరు కూతుళ్లను చూసుకోవాల్సిన బాధ్యత తమమీదే ఉందన్నారు. అయితే కొత్త ఇళ్లు పూర్తి అయిన సమాచారం




అందగానే ఆ ఇంట్లోకి వెళ్లనున్నట్లు జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. తన పెద్ద కూతురు ప్రియాంకా.. 44 రోజుల పాటు ఐసీయూలో చికిత్స పొందినట్లు చెప్పారు. షిమ్లాలో హాలీడే కోసం వెళ్లినప్పుడు ఆ అమ్మాయి చాలా ఇబ్బందిపడినట్లు తెలిపారు. ట్రాచెస్టమీ ట్యూబ్‌తో ఆమె చికిత్స జరుగుతోందన్నారు. తమ కూతుళ్లకు నిరంతరం ఛాతి, శ్వాసకోస, నరాల సంబంధిత థెరపీ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు రెగ్యులర్‌గా పెయిన్, స్పీచ్ చికిత్స కూడా జరుగుతోందన్నారు. గతంలో మాజీ సీజేఐలు కూడా అధికార నివాసాల్లో ఎక్స్‌టెన్షన్ తీసుకున్నట్లు ఆయన గుర్తు చేశారు. సీజేఐ యూయూ లలిత్, ఎన్వీ రమణ తో పాటు ఇతర టాప్ జడ్జీలు ఆ అవకాశాన్ని వాడుకున్నట్లు చంద్రచూడ్ చెప్పారు. రిటైర్మెంట్ సమయంలో జరిగిన పరిణామాల గురించి జస్టిస్ చంద్రచూడ్ వివరిస్తూ.. తన తర్వాత బాధ్యతలు స్వీకరించిన సీజేఐ సంజీవ్ ఖన్నాతో బంగ్లాను ఖాళీ చేసే అంశాన్ని మాట్లాడినట్లు చెప్పారు. సీజేఐ బంగ్లాలోనే కొనసామని జస్టిస్ ఖన్నా తనకు చెప్పినట్లు చంద్రచూడ్ తెలిపారు. ఎందుకంటే జస్టిస్ ఖన్నా ప్రభుత్వ బంగ్లాలో ఉండాలనుకోలేదన్నారు. ఖన్నా హామీ నేపథ్యంలో చంద్రచూడ్ అక్కడే ఉంటున్నారు. రిటైర్మెంట్ తర్వాత కేవలం ఆర్నెళ్ల వరకే ఎక్స్‌టెన్షన్ ఉంటుంది. కానీ ఈ ఏడాది మే 31 వరకు అదనంగా పొడిగింపు ఇచ్చారు. ఆ కాలపరిమితి దాటడంతో చంద్రచూడ్‌ను బంగ్లాను ఖాళీ చేయాలని ఆదేశిస్తూ కేంద్రానికి సుప్రీం లేఖ రాసింది.

## మెట్రో'లో జనం కిటకిట..
## తొక్కిసలాట భయంలో..



మహారాష్ట్రలోని ముంబై మెట్రోలో సోమవారం ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. ముంబై మెట్రో అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సాంకేతిక లోపం కారణంగా మెట్రో రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నందున ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. వెర్సోవా ఘట్కోపర్ లైన్ వన్‌లో మెట్రో రాకపోకల్లో జాప్యం జరుగుతున్నదన్నారు. ప్రయాణికుల విపరీతమైన రద్దీ కారణంగా ఘాట్కోపర్ స్టేషన్‌లో తొక్కిసలాట తరహా పరిస్థితి ఏర్పడిందని, త్వరగా చర్యలు తీసుకోవాలని ఒక యూజర్ 'ఎక్స్' ప్లాట్‌ఫారంలో కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ మెట్రో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయని అధికారులు తెలిపారు. ముంబై మెట్రో రద్దీపై సోషల్ మీడియా యూజర్స్ పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. కొందరు ఈరోజు ఆఫీసుకు వెళ్లలేమని, వర్క్ ఫ్రమ్‌హోమ్ కావాలని బాస్‌లకు మెసేజ్ పెట్టామని తెలిపారు. ప్రభుత్వం ముంబైలోని రైలు సేవలపై దృష్టి సారించాలని పలువురు కోరారు.

# భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం



జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు.

**పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్..**

బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి. 'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్తావించలేదు.

## 'మహా'తీరంలో పాక్ నౌక?
## అంతటా హై అలర్ట్



ముంబై: మహారాష్ట్ర తీరంలో కలకలం చెలరేగింది. భారత నావికాదళ రాడార్ సముద్రంలో ఒక అనుమానాస్పద నౌకను గుర్తించగా, అది పాకిస్తాన్ ఫిషింగ్ నౌక అయివుండవచ్చని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రేవ్‌దండా తీరం సమీపంలో ఈ అనుమానాస్పద నౌక కనిపించిన దరిమిలా మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ తీరం వెంబడి భద్రతను మరింతగా పెంచారు. తీరం వెంబడి పోలీసు దళాలను మోహరించారు. ముందు జాగ్రత్త చర్యగా రాయగఢ్ జిల్లాలో భద్రతను పెంచారని ఒక అధికారి తెలిపారు. ఆదివారం రాత్రి భారత నావికాదళ రాడార్ రెవ్‌దండాలోని కొర్లై తీరానికి రెండు నాటికల్ మైళ్ల దూరంలో అనుమానస్పద నౌకను గుర్తించింది. ప్రస్తుతం పోలీసులు, సముద్రతీర భద్రతా సిబ్బంది ఆ నౌక కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. రాయ్‌గడ్ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూఆర్‌టీ), బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ (బీడీడీఎస్), నేవీ కోస్ట్ గార్డ్ సిబ్బంది అనుమానాస్పద నౌక ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. రాయ్‌గడ్ పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) అంచల్ దలాల్, ఇతర సీనియర్ పోలీసు అధికారులు తీరానికి చేరుకున్నారు. ఆ నౌకను చేరుకునేందుకు అధికారులు ప్రయత్నించారు. అయితే వాతావరణం అనుకూలంగా లేని కారణంగా వారు వెనుదిరిగారు. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా పడవను గుర్తించి, దానిని చేరుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు సఫలం కావడం లేదు.

## అవును.. నేను పాక్ ఆర్మీ ఏజెంట్‌నే

26/11 ముంబయి ఉగ్రదాడుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవూర్ హుస్సేన్ రాణా తన నేరాన్ని అంగీకరించాడు. అంతేకాదు.. పాకిస్తాన్ ఆర్మీకి అత్యంత విశ్వసనీయమైన ఏజెంట్‌గానూ తాను పనిచేశానని విచారణలో వెల్లడించాడు. ఈ మేరకు ఓ జాతీయ మీడియా సోమవారం ఓ కథనం ప్రచురించింది. ముంబై ఉగ్రదాడుల కేసులో అమెరికా నుంచి అప్పగింత మీద వచ్చిన రాణా.. ప్రస్తుతం ఢిల్లీ తిహార్ జైలులో %చీ×ూ% కస్టడీలో ఉన్నాడు. అయితే ముంబై క్రైమ్ బ్రాంచ్ విచారణలో 2008 ముంబై ఉగ్రదాడుల్లో తన ప్రేమయం ఉన్నట్లు అంగీకరించాడు. అంతేకాదు తాను, తన మిత్రుడు డేవిడ్ హెడ్‌లీతో కలిసి లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ ద్వారా పలు శిక్షణా శిబిరాల్లో పాల్గొన్నట్టు వెల్లడించాడు. లష్కరే తోయిబా కేవలం ఉగ్రవాద సంస్థ మాత్రమే కాదని ప్రధానంగా ఓ గూఢచార సంస్థలా పనిచేస్తుందని తహవూర్ రాణా వెల్లడించినట్లు తెలుస్తోంది. ముంబైలో ఇమ్మిగ్రేషన్ సెంటర్‌ను ఓపెన్ చేయాలన్న ఆలోచన తనదేనని, ఆ కార్యాలయం ద్వారా జరిగిన ఆర్థిక లావాదేవీలను వ్యాపార ఖర్చులుగా చూపించానని, 2008 నవంబర్‌లో జరిగిన ముంబయి దాడుల సమయంలో తాను ముంబయిలోనే ఉన్నానని, అది ఉగ్రవాదుల ప్రణాళికలో భాగమే అని అంగీకరించాడు. దాడులకు ముందు ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ వంటి ప్రదేశాలను స్వయంగా పరిశీలించినట్టు తెలిపాడు. అంతేకాదు.. ఈ దాడులు పాకిస్తాన్ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (%×ూ×%) సహకారంతోనే జరిగాయని తాను నమ్ముతున్నట్లు తహవూర్ రాణా వెల్లడించాడు. ఈ మేరకు ఇండియా టుడే ఓ కథనం ప్రచురించింది. ఇదిలా ఉంటే.. ముంబై దాడుల్లో తన ప్రమేయం లేదంటూ రాణా ఇప్పటిదాకా బుకాయిస్తూ వచ్చిన సంగతి తెలిసిందే. కానీ తాజా విచారణలో తన పాత్రను అంగీకరించడంతో పాటు పాక్ నిఘా వ్యవస్థ ప్రేమయం ఉండొచ్చన్న వ్యాఖ్యలు ఈ కేసును కీలక మలుపు తిప్పేలా కనిపిస్తున్నాయి.

## త్రిపురలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో టెన్షన్..

**గవర్నర్‌ను కలిసిన తిప్రా మోతా చీఫ్**

**కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరిస్తామని తిప్రా మోథా పార్టీ ఎమ్మెల్యే హెచ్చరిక**

**సీఎం మాణిక్ సాహా నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో చీలికలపై ఊహాగానాలు**



**అగర్తల:** త్రిపురలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో టెన్షన్ పరిస్థితులు కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరిస్తామని తిప్రా మోథా పార్టీ (టీఎంపీ) ఎమ్మెల్యే రంజిత్ దేవ్‌బర్మ శనివారం హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ చీఫ్ ప్రద్యోత్ కిషోర్ మాణిక్య దేవ్‌బర్మ గవర్నర్ ఇంద్రసేన రెడ్డితో ఆదివారం సమావేశం కావడం కలకలం రేపింది. మాజీ సీఎం, బీజేపీ ఎంపీ బిప్లావ్ కుమార్ దేబ్ టీఎంపీ చీఫ్‌ను కలిసిన తర్వాత ఈ పరిణామం జరిగింది. దీంతో సీఎం మాణిక్ సాహా నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో చీలికలపై ఊహాగానాలు వెల్లువెత్తాయి.

కాగా, 2024 మార్చిలో సంతకం చేసిన త్రైపాక్షిక ఒప్పందాన్ని అమలు చేయడంలో పురోగతి లేకపోవడం, అక్రమ చొరబాట్లపై తగిన చర్యలు తీసుకోకపోవడం, రాష్ట్రంలో రోహింగ్యాలు, బంగ్లాదేశ్ వలసదారులకు సంబంధించి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ మే నెలలో జారీ చేసిన నోటిఫికేషన్ తర్వాత టీఎంపీలో అసంతృప్తి పెరిగింది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి మద్దతు వెనక్కి తీసుకోవాలని యోచిస్తున్నది.

మరోవైపు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లకుగాను టీఎంపీ తొలిసారి ఒంటరిగా 42 స్థానాల్లో పోటీ చేసింది. 13 సీట్లు గెలిచింది. బీజేపీ, ఐపీఎఫ్‌టీ కూటమి కలిసి పోటీ చేశాయి. అయితే మ్యాజిక్ ఫిగర్ 31 కంటే ఒక స్థానం అదనంగా 32 సీట్లలో బీజేపీ, ఐపీఎఫ్‌టీ ఒక స్థానంలో విజయం సాధించాయి. 33 సీట్ల ఆధిపత్యంతో తిరిగి అధికారంలోకి వచ్చాయి.

కాగా, గత ఏడాది మార్చిలో కేంద్రం, త్రిపుర ప్రభుత్వంతో త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత బీజేపీ, ఐపీఎఫ్‌టీ సంకీర్ణ ప్రభుత్వంలో టీఎంపీ చేరింది. అయితే కూటమి ప్రభుత్వానికి మద్దతు వెనక్కి తీసుకోవాలని తాజాగా ఆ పార్టీ భావిస్తున్నది.

మా కలం - ప్రజాభివృద్ధి బలం
RNI No : APTEL/2020/15906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# టెక్‌తో నేరగాళ్లకు చెక్

-మొదటిపేజీ తరువాయి

**నిఘాతో భయం...**

క్రైమ్ హాట్ స్పాట్లపై సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా పెట్టాలని సీఎం ఆదేశించారు. నిఘా పటిష్ఠంగా ఉందని తెలిస్తే నేరస్థులు భయపడతారని చెప్పారు. పోలీసు వ్యవస్థకు సహకరించని వ్యక్తులపట్ల మరింత కఠినంగా వ్యహరించాలని స్పష్టం చేశారు. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్లలో ప్రజా భద్రత కోసం, నేరాల కట్టడికి, దర్యాప్తు నిమిత్తం, శాంతిభద్రతల పర్యవేక్షణకు పెద్దసంఖ్యలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింపజేయాలని అన్నారు. బహిరంగ కూడళ్లలో సీసీ కెమెరాలను పోలీసు విభాగం ఏర్పాటు చేయాలన్నారు. వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా ఆరా తీశారు. ప్రభుత్వ రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్‌చైన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. రెవెన్యూ రికార్డులను కూడా ప్రక్షాళన చేసేందుకు నూతన సాంకేతికతను వినియోగించాలన్నారు. ప్రభుత్వ శాఖలన్నింటికీ సంబంధించిన సమాచారం కూడా టెక్నాలజీ సాయంతో భద్రపరిచే చర్యలు చేపట్టాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్న సేవలన్నీ ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండాలని చెప్పారు. రాష్ట్రంలో పిడుగులు పడే ప్రాంతాల్లో ప్రాణాలు కాపాడేలా ముందస్తు సమాచారం అందించాలని, అక్కడ సైరన్ మోగించాలని సూచించారు. రిజర్వాయర్లను పూర్తి సామర్థ్యంతో నింపాలని చెప్పారు. పీ4ను వినియోగించుకుంటూ 2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి పనిచేయాలని ఆదేశించారు. ప్రజా ప్రభుత్వ శాఖ తమ దగ్గరున్న లబ్ధిదారుల డేటా సహా ఇతర వివరాలను ఆర్టీజీఎసతో సమన్వయం చేసుకోవాలన్నారు.



**క్వాంటమ్ కంప్యూటింగ్‌పై సమగ్ర అధ్యయనం**

క్వాంటమ్ కంప్యూటింగ్‌పై సమగ్ర అధ్యయనం చేయాలని, ఇప్పుడున్న ఈ తరహా కంప్యూటర్ల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు వాటిని తయారు చేస్తున్న సంస్థలను పరిశీలించాలని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలో క్వాంటమ్ కంప్యూటింగ్‌పై ఆ శాఖ అధికారులతో సీఎం సమీక్షను నిర్వహించారు. గతనెల 30న జరిగిన క్వాంటమ్ కంప్యూటింగ్ వర్క్‌షాపులో చేసిన తీర్మానాలను అమలు చేయడంపైనా సమీక్షించారు. ఈ తీర్మానాల మేరకు జనవరి ఒకటిన అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని ప్రారంభించడంపై బుధవారం జరిగే క్యాబినెట్ భేటీలో ప్రతిపాదనలు పెట్టి ఆమోదం పొందనున్నారు. కాగా, క్వాంటమ్‌పై అధ్యయనానికి.. మంగళవారం బెంగళూరులో సుమారు 12 ప్రఖ్యాత ఐటీ కంపెనీల ప్రతినిధులతోఐటీ శాఖ మంత్రి లోకేశ్, కార్యదర్శి కాటమనేని భాస్కర్ భేటీ కానున్నారు.

**14న ఢిల్లీకి సీఎం చంద్రబాబు**

ముఖ్యమంత్రి చంద్రబాబు 14 సాయంత్రం ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. మూడు రోజులపాటు సాగే ఈ పర్యటనలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతోపాటు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, జలవనరుల మంత్రి సీఆర్ పాటిల్‌తోపాటు పలువురు కేంద్ర మంత్రులను ఆయన కలవనున్నారు. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు వివాదంపై కేంద్ర జలవనరుల శాఖ మంత్రితో సీఎం చర్చించే అవకాశం ఉంది.

# సవాళ్లకు సై అంటేనే..
# జీవితంలో ఎదుగుదల సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

విద్యా శాఖను మార్చగలిగితే ఏ శాఖనైనా మార్చగలననే నమ్మకంతో, పట్టుదలతో ముందుకు వెళుతున్నా. సృష్టిలో అందరికన్నా ఎక్కువ భారం మోసేది తల్లి.ఆ తల్లి భారాన్ని కొంతైనా తగ్గించాలనే ఉద్దేశంతో తల్లికి వందనం పేరుతో ప్రతి బిడ్డ చదువుకు ఆర్థిక సాయం అందిస్తున్నాం. మంత్రి పదవిని ఒక పవిత్రమైన బాధ్యతగా తీసుకున్నా. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్న కూడా చెట్లు పెంచాలని విద్యార్థు లకు పిలుపునిస్తున్నారు. ఆయన సూచనల మేరకు పాఠశాలల్లో గ్రీన్ పాస్‌పోర్టు ప్రారంభిస్తాం. ప్రతి విద్యార్థి ఒక మొక్కను మూడేళ్లు పెంచాలి.దానిని ఉపాధ్యాయుడు పరిశీలించి మార్కు లు వేస్తారు. 'ఒక క్లాస్ ఒక టీచర్' అనే నినాదంతో ఉపాధ్యా య పోస్టులను భర్తీ చేస్తున్నాం. పిల్లలకు మధ్యాహ్న భోజనం లో సన్నబియ్యం వాడబోతున్నాం" అని లోకేశ్ అన్నా రు.



**వీఆర్ స్కూలు అద్భుతం**

"సమాజంలో ఉన్న నిరుపేదలను, సంపన్నుల సహకారంతో కాస్త పైకి తేవడానికి ప్రవేశపెట్టిన పీ4 పథకం ఎలాంటి మార్పులు తెస్తోందో వీఆర్ స్కూలు చూసిన తరువాత అర్థమ య్యింది. ఈ స్కూలు చూసి ఆశ్చర్యపోతున్నా. నేను చదువు కున్న స్కూలు కన్నా బాగుంది. మంగళగిరిలో ఇలాంటిస్కూలు లేదనే ఈర్ష్య కూడా కలుగుతోంది. ఆరు నెలల క్రితం శిథిలా వస్థలో ఉన్న ఈ పాఠశాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన విద్యాలయంగా మార్చిన మంత్రి నారాయణను, ఆయన కుమార్తె షరిణిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. దక్షిణ భారత దేశంలోనే ఇలాంటి ప్రమాణాలు గల ప్రభుత్వ పాఠశాల మరొకటి లేదు. రాష్ట్రవ్యాప్తంగా కనీసం నియోజకవ ర్గానికి ఒక్కటైనా ఇలాంటి స్కూలు ఏర్పాటు చేస్తాం. ఏడాది లోపు మంగళగిరిలో కూడా ఇలాంటి స్కూలు ఏర్పాటు చేస్తా ను. వసతులతో పాటు విద్యాప్రమాణాలు, ఫలితాల్లో కూడా నారాయణ మాస్టర్‌తో పోటీ పడతాను" అని అన్నారు. పీ-4 కింద ప్రభుత్వ స్కూళ్లను దత్తత తీసుకొని అభివృద్ధి చేయడానికి ముందుకొచ్చిన నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ప్రతినిధులు, నారాయణ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రతినిధి షరిణి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని లోకేశ్ సత్కరించారు. మరింత మంది దాతలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**సరదాగా క్రికెట్.. వాలీబాల్**

వీఆర్ స్కూలు ప్రారంభోత్సవం సందర్భంగా లోకేశ్ పాఠశాల ఆవరణం మొత్తం కలియతిరిగారు. క్లాస్ రూంలో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డులు, హైడ్రోఫోనిక్ ల్యాబ్‌లు, యాక్టివిటీ హాలు తదితరాలను పరిశీలించారు. అంతర్జాతీయ ప్రమాణాల తో తయారు చేసిన ప్లే గ్రౌండ్ చూసి లోకేశ్ సంతోషించారు. కాసేపు క్రికెట్ ఆడి బ్యాటింగ్ చేశారు. వాలీబాల్ ఆడారు. తనతో పాటు ఆడాలని విద్యార్థులను ప్రోత్సహించారు. మైదానమంతా తిరిగారు.

**నారాయణకు అభినందనలు**

గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థతో పాటు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి భ్రష్టుపట్టించిందనడానికి వీఆర్ స్కూలే ఉదాహ రణ అని మంత్రి నారాయణ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబా బు, మంత్రి లోకేశ్ సహకారంతో ఈ పాఠశాలను పునఃప్రారం భించామన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, ఫరూ క్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ... పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్ద డానికి కారణమైన మంత్రి నారాయణను అభినందించారు.

**ఆరోగ్య రొట్టె పట్టుకున్న లోకేశ్**

నెల్లూరు బారాషాహీ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగలో లోకేశ్ పాల్గొన్నారు. భక్తులతో కలిసి ఆరోగ్య రొట్టెను పట్టుకు న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని కోరుకొంటూ తాను ఆరోగ్య రొట్టె పట్టుకున్నానని తెలిపారు. సుమారు రెండు గంటల పాటు దర్గా ప్రాంగణంలో భక్తుల మధ్య గడిపారు. భక్తులను పలుకరించి సౌకర్యాలపై ఆరా తీశారు.

**ఇద్దరు యాచక పిల్లల దత్తత**

ఇద్దరు యాచకుల పిల్లలను మంత్రి లోకేశ్ దత్తత తీసుకు న్నారు. వారి ఉన్నత చదువుల వరకు వారి బాధ్యత తాను తీసుకుంటున్నట్లు ప్రకటించారు. వీఆర్ హైస్కూలు క్రీడా మైదానంలో ఆడుకుంటున్న యాచిక వృత్తికి చెందిన ఇద్దరు చిన్న పిల్లలను మున్సిపల్ కమిషనర్ నందన్ చూసి, మంత్రి నారాయణ వద్దకు తీసుకెళ్లారు. వారి పేర్లు పెంచలయ్య, వెంకటేశ్వర్లు. ఇక్కడ చదువుకుంటారా? అని మంత్రి వారిని అడిగారు. స్కూలులో చేర్చుకుంటే చదువుకుంటామని పిల్లలు చెప్పారు. నారాయణ ఈ విషయాన్ని లోకేశ్ దృష్టికి తీసుకెళ్లా రు. నెల్లూరు నగరంలో యాచక వృత్తిలో ఒక బడి ఈడు పిల్లా డు కూడా ఉండటానికి వీల్లేదని, అలాంటి వారిని గుర్తించి వీఆర్ స్కూలులో అడ్మిషన్ కల్పించాలని లోకేశ్ అన్నారు. పెంచలయ్య, వెంకటేశ్వర్లును దత్తత తీసుకొంటున్నట్టు సభా వేదికపై ప్రకటించారు. వారు ఉన్నత చదువులు చదివే వరకు విద్యాపరంగా అవసరాలన్ని తానే చూసుకుంటానని భరోసా ఇచ్చారు.

**కార్పొరేట్‌కు దీటుగా వీఆర్ హైస్కూల్**


నెల్లూరులో ఘన చరిత్ర గల వీఆర్ (వెంకటగిరి రాజాస్) హైస్కూల్ పూర్వవైభవం సంతరించుకుంది. అత్యాధునిక హం గులతో ఈ పాఠశాల రూపుదిద్దుకుంది. 1875లో ప్రారం భమైన వీఆర్ విద్యా సంస్థలకు 150 ఏళ్ల చరిత్ర ఉంది. ఎంతోమంది ఇక్కడే చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిం చారు. అలాంటి మహోన్నత పాఠశాల గత వైసీపీ ప్రభుత్వం లో మూతపడింది. నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ, నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మంత్రి నారాయణ ఈ స్కూలును సుమారు రూ.15 కోట్లతో సుందరంగా తీర్చిదిద్దారు. ఈ విద్యా సంస్థలో వెయ్యిమంది నిరుపేద విద్యార్థులు అడ్మిషన్లు పొంది డిజిటల్ విద్యను అందుకోబోతున్నారు. ప్యానల్ బోర్డు లు, ల్యాబ్‌లు, అత్యాధునిక ఆటస్థలం, బెంచీలు, విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, ఆరు జతల యూనిఫాం వంటి వసతు లతో నెల్లూరుకే తలమానికంగా నిలుస్తోంది. ఉదయం, సాయ ంత్రం అల్పాహార విందు, మధ్యాహ్న భోజనం, బడికి దగ్గరగా ఉన్న విద్యార్థులకు ఉచిత సైకిళ్లు, దూరంగా ఉన్నవారికి బస్ సౌకర్యం కల్పిస్తూ కార్పొరేట్ పాఠశాలల కంటే దీటుగా ఉత్తమ విద్యను అందించనున్నారు.

# నల్లపరెడ్డి ఇంటిపై అల్లరిమూకల దాడి
# ఇల్లు, కారు ధ్వంసం శ్రీ ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలే కారణం?

**స్వర్ణసాగరం నెల్లూరు ప్రతినిధి :**

కోవూరు మాజీ ఎంఎల్ఎ, సీనియర్ రాజకీయ నాయకులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటిపై అల్లరిమూకలు సోమ వారం రాత్రి దాడి చేశాయి. కర్రలు, కత్తులు, గొడ్డళ్లతో నగరంలోని సుజాతమ్మ కాలనీలోని నల్లపురెడ్డి ఇంటిపై దాడికి పాల్పడ్డారు. సోమవారం సాయంత్రం కోవూరులో జరిగిన వైసిపి కార్యకర్తల సమావేశంలో ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై నల్లపరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనికి ప్రతిగా దాడి జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సమావేశం తరు వాత అల్లరిమూకలు ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంట్లోకి ఒక్కసారిగా చొరబడ్డారు. ఆయన కారును పడదో శారు. ఇంట్లోని విలువైన కంప్యూటర్లను, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. ఈ సమయంలో ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంట్లో లేరు.





దాడి విషయం తెలుసుకొని పోలీసులు రావడంతో అక్కడి నుంచి అల్లరిమూక పరారైంది. ప్రసన్నకుమార్‌రెడ్డిని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఎ సంజీవ య్యలు పరామర్శిం చారు. ఈ సంఘటనకు ఎంఎల్ఎ ప్రశాం తిరెడ్డి అనుచరులే కారణమని విమర్శించారు. ఈ ఘటనతో ఒక్కసారిగా కోవూరు నియోజకవర్గంలో ఉద్రిక్తత నెలకొంది. ఎప్పుడు ఏం జరుగు తుందనే భయాందోళనల్లో ఇరుపార్టీల నాయకులూ ఉన్నారు.

## అక్కడికెళ్లి ఏం చేస్తావు జగన్

**న్యూఢిల్లీ :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు మరోసారి మండిపడ్డారు. పరామర్శల పేరుతో వైఎస్ జగన్ అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పు పట్టారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రి కె. అచ్చెన్నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. మళ్లీ ఓదార్పు యాత్రలంటూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెచ్చే విధంగా చూస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేయాలనే ప్రయత్నం జగన్ చేస్తున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి వాడే వారిని పరామర్శించడానికి వెళ్లి రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా చనిపోతే ఏడాది తర్వాత పరామర్శకు వెళ్తారా? అంటూ వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటనపై ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది పాలనలోనే ఆంధ్రప్రదేశ్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడిదని గుర్తు చేశారు. ప్రతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించి.. రైతులతోపాటు ప్రజలకు సహాయం చేస్తున్నారని వివరించారు. ఆ క్రమంలో పొగాకు కొనుగోలు చేస్తున్నామని.. అలాగే మామిడి రైతులకు సైతం సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అయితే బంగారు పాలెం వ్యవసాయ మార్కెట్‌కు వెళ్తున్నామని వైసీపీ నేతలు అంటున్నారని.. అక్కడికి వెళ్ళి ఏం చేస్తావంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ పర్యటన కోసం 800 బస్సులు, 2 వేల కార్లతోపాటు ఏడు జిల్లాల నుంచి రైతులను తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేర్లు చెప్పి లా అండ్ ఆర్డర్ లేదని ప్రపంచానికి తెలియజేసే నీచమైన ప్రయత్నానికి వైఎస్ జగన్ తెర తీశారన్నారు. రైతులను మార్కెట్‌కు తీసుకు వెళ్లాలని.. అంతేకానీ ఇలా సమస్యలు సృష్టించడం ఏమిటని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు సూటిగా ప్రశ్నించారు. ఇది బల ప్రదర్శన కాదో చెప్పాలంటూ వైఎస్ జగన్‌ను ఆయన డిమాండ్ చేశారు. శాంతి భద్రతల సమస్యలు సృష్టించేందుకు ఈ విధంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. గత ఐదేళ్లలో ప్రజల సమస్యలు ఒక్కటి కూడా వినలేదంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ వైఖరిని నిలదీశారు. పార్టీ జెండా తీసే పరిస్థితి వచ్చే సరికి ఇవన్నీ చేస్తున్నారంటూ వైసీపీ అధినేతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు మిర్చి రైతుల ధర్నాకు వెళ్లి.. మిర్చి బస్తాలు దొంగిలించారని విమర్శించారు. కూటమి సర్కార్ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మంగళవారం మార్కెట్‌కు వచ్చే వైఎస్ జగన్‌ను నిలదీయాలని రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. అందుకోసం ప్రజల్లో చైతన్యం రావాల్సి ఉందన్నారు.

## నెలాఖరులోగా మార్కెట్ యార్డులు, దేవాలయ కమిటీలను భర్తీచేస్తాం!

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నారా లోకేష్ సూచించారు రాష్ట్రంలో వైయస్ జగన్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తున్నదని ప్రతి మంచి పనిని వారు వ్యతిరేకిస్తున్నారని మనం ప్రజలకి వాస్త విషయాలు ఎప్పటికప్పుడు చెబుతూ ప్రజలను చైతన్యవంతులు చేయాల్సిన బాధ్యత కార్యకర్తల పైనే ఉందని కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని నాయకుల సైతం నిత్యం కార్యకర్తలకు తోడుగా ఉండాలని ఎమ్మెల్యేలు మంత్రులు అందరూ పార్టీ కార్యకర్తలని కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని అందరూ నాయకులు ఆ విధంగా పని చేయాలని మంత్రి నారా లోకేష్ సూచించారు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి నారా లోకేష్ నెల్లూరు పర్యటన విజయవంతం చేశారు అడుగడుగునా మంత్రి నారా లోకేష్ కి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి

## ఇండోసోల్ వద్దు

**నెల్లూరు :** కందుకూరు, సింగరాయకొండ సమీపంలోని కరేడు గ్రామం మండుతోంది. సారవంతమైన భూములు ఒక కంపెనీకి కట్టబెడతామంటే ఊరుకోబోమంటూ అక్కడి రైతులు రోడ్డెక్కారు. బంగారం పండే తమ భూములను వదిలి తామెక్కడకి పోవాలనేది వారి ప్రశ్న. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆక్కడి ప్రజలు ఇటీవల హైవే దిగ్బంధం చేయడంతో విషయం వెలుగులోనికి వచ్చింది. అక్కడి రైతులకు అన్యాయం జరుగుతోంది అంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, ఃజఅ పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆరోపిస్తున్నారు"కరేడు" గ్రామం ఉమ్మడి నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. పలువురు ఎనలిస్ట్‌లు, గ్రామ ప్రజలు చెబుతున్న దాని ప్రకారం గత వైసీపీ హయాంలో ఇండిసోల్ అనే కంపెనీ కోసం పీవీ మాడ్యూల్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి 5000 ఎకరాల భూమిని రామాయపట్నం పోర్టు సమీపంలో కేటాయించింది. అది జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుల కంపెనీ అని ప్రజలకు రైతులకు అన్యాయం చేసి భూమిని అప్పజెబుతున్నారు అంటూ వామపక్షాలు, ప్రజలు ఆరోపించారు. 2024 ఎన్నికల ముందు ఆ భూ కేటాయింపులను మరింత పెంచారు. యువగళం పాదయాత్రలో భాగంగా పర్యటనకు వచ్చిన లోకేష్ ఆ సంస్థ జగన్ సన్నిహితులదే అని విమర్శలు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఆ భూసేకరణ ఆపేస్తారని అనుకున్నామని కానీ ఆలా జరగలేదు అని గ్రామస్తులు అంటున్నారు. రామాయపట్నం సమీపంలో జగన్ ప్రభుత్వం కేటాయించిన భూముల్ని బీపీసీయెల్ రిఫైనరీ కోసం వెనక్కి తీసుకున్నారు. దానికి బదులు 'కరేడు' గ్రామం దగ్గర 8000 ఎకరాలపైగా భూమిని ఇండో సోల్ కంపెనీకి కేటాయించడం వివాదాస్పదమైందని అంటున్నారు వామపక్షాల నేతలు. "అప్పుడు జగన్, ఇప్పుడు కూటమి కేటాయించిన భూములు అత్యంత విలువైనవని చెబుతున్నారు రైతులు. "రెండేసి పంటలు పండించే భూమి. కాస్త లోతుగా తవ్వితే చాలు నీరు పడే సారవంతమైన భూములు. ప్రైవేటు కంపెనీకి కేటాయించడం ఏంటి. ఇదే ప్రాంతంలో ఎన్నో అప్‌ల్యాండ్ లేదా డ్రైల్యాండ్‌ను పరిశ్రమకు కేటాయించాలి. తమ భూముల్ని మాత్రం వదిలేయాలి" అని కరేడు గ్రామస్తుడు వెంకటేశ్వర్లు అంటున్నారు. కరేడు గ్రామానికి చెందిన భూములు వదిలేయాలని నేషనల్ హైవేని దిగ్బంధించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వ అధికారులు వచ్చి వారికి నచ్చజెప్పి తాత్కాలికంగా ఆందోళన అదుపు చేయగలిగారు. ప్రస్తుతానికి గ్రామ సభలు ఏర్పాటు చేసి అక్కడ రైతులు ప్రజలతో సంప్రదింపులు జరుపుతున్నారు. "ఈ భూ కేటాయింపు వల్ల అటు ఇటుగా పదివేల మందికిపైగానే ప్రభావితం అవుతారు. ముందస్తుగా 4వేల ఎకరాల సేకరణకు రాత్రికి రాత్రి నోటిఫికేషన్ ఇచ్చారు" అని ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇలా రాత్రికి రాత్రే నోటిఫికేషన్ ఇవ్వడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ భూ సేకరణపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తమ ఆందోళనను ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆందోళన ప్రభావం కందుకూరు నియోజకవర్గంతోపాటు కొండేపి,కావలి లాంటి కీలక నియోజకవర్గాలపైనా పడే అవకాశం ఉందని ఎనలిస్ట్‌లు అంటున్నారు.అప్పట్లో భూకేటాయింపులు చేసిన వైసిపిగానీ, ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకెళుతున్న కూటమిగాని ఈ వివాదంపై నోరుమెదకపోవడం ఏంటని వైఎస్ షర్మిల, రామచంద్ర యాదవ్ లాంటి రాజకీయవేత్తలు విమర్శలు చేస్తున్నారు.

## జీరో పావర్టీ దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం: మంత్రి అనగాని

**తిరుపతి:** జీరో పావర్టీ దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అందుకోసం నియోజకవర్గాలు, జిల్లాలవారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని అధ్యక్షతన స్వర్ణాంధ్ర విజన్, పీ-4పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "విజన్ ప్లాన్ తయారీకి ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వ్యవసాయ, పరిశ్రమ, సేవారంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకోవాలి. తిరుపతి జిల్లాను మొదటిస్థానంలో నిలబెట్టాలి. బంగారు కుటుంబాల జీవన ప్రమాణాలు పెరిగేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు. 2018లో తెదేపా ప్రభుత్వమే మామిడి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కూడా కిలోకు రూ.4 అదనంగా ఇచ్చి ఆదుకున్నామన్నారు.



స్వర్ణసాగరం



తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# శ్రీకాళహస్తి - తిరుపతి రహదారిపై వంతెన ప్రమాదంలో







స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి పట్టణం నుండి వేడం మీదుగా తిరుపతికి వెళ్ళే ప్రధాన రహదారిపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉండడంతో ప్రయాణికుల భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడింది.

ప్రధాన సమస్య: వంతెన శిథిలమై ప్రమాదకర స్థితిలో ఉంది. ప్రభావిత ప్రాంతాలు: శ్రీకాళహస్తి, వేడం మరియు చుట్టుపక్కల గ్రామాలు. ఉపయోగించేవారు: వ్యాపార, ఉద్యోగ, వ్యవసాయ, విద్యా సంబంధిత అవసరాల కోసం అధిక సంఖ్యలో ప్రజలు ఈ రహదారిని ఉపయోగిస్తున్నారు.

సంభావ్య ప్రమాదాలు: ప్రయాణికులకు ప్రాణనష్టం.

రవాణా వ్యవస్థకు తీవ్ర అంతరాయం.

వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఆటంకం మరియు రైతులకు నష్టం. అవసరమైన చర్యలు: సంబంధిత అధికారులు వంతెన మరమ్మత్తులు లేదా పునర్నిర్మాణం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రజల భద్రతను ప్రథమ ప్రాధాన్యతగా పరిగణించాలి. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రజా ప్రతినిధులు ప్రజల అవసరాలను గుర్తుంచుకోవాలి.

# టి ఏ బాల వర్ధన్ కు..ఘనంగా పదవి విరమణ సన్మానం





## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

## ఎంపీడీవో మోహన మురళి

శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం: (జూలై 7) ప్రభుత్వ ఉద్యోగి అంటే.. ప్రతి ఒక్కరికి పదవి విరమణ తప్పనిసరిగా ఉంటుందని, ఇక మిగిలిన విశ్రాంతి జీవితాన్ని కుటుంబంతో గడపడానికి ప్రభుత్వం మార్గదర్శకంగా నియమ నిబంధనలను రూపొందించిందని, అందులో భాగమే నేడు పదవి విరమణ తప్పనిసరి అయిందని ఎంపీడీవో మోహన మురళి పేర్కొన్నారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఉపాధి టి ఏ బాలవర్ధన్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగి అయిన టీఏ బాల వర్ధన్ మాట్లాడుతూ.. తన ఉద్యోగ రీత్యా ప్రతి ఒక్కరికి న్యాయం చేయడానికి తమ వంతు కృషి చేశానన్నారు. ఉద్యోగంలో భాగంగా కొన్ని తప్పులు జరిగి ఉన్న... తనకు సహకరించిన అధికారులకు.. తన తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. తను పదవి విరమణ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి నా అభినందనలు అంటూ కంటతడి స్వరంతో పలికారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో మోహన మురళి, ఏపీవో లు లలిత, చంద్రశేఖర్, టి ఏ లు నోమేశ్వరి, తదితర బృందం, క్షేత్రస్థాయి సిబ్బంది తో కలిసి పదవి విరమణ పొందిన బాలవర్ధన్ దంపతులకు సన్మానం చేశారు.

**పలువురికి వీడ్కోలు శుభాకాంక్షలు....**

ఇదివరకే మండలంలో పనిచేసిన ఏపీవో చంద్రశేఖర్, టి ఏ లు నవ్వాద్, రేఖ లకు తమ శాఖల వారు, మండల అభివృద్ధి అధికారి మోహన్ మురళి కలిసి సన్మానం చేశారు. అనంతరం వారికి వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు.

# “రొట్టెల పండుగ భక్తులకు “రెడ్ క్రాస్ సేవలు”



## దాసరి రాజేంద్రప్రసాద్,ఎంసీ మెంబర్.

రెండవ రోజు సోమవారం నెల్లూరు ప్రతిష్టాత్మక భాషా దర్గా రొట్టెల పండుగను సందర్శించిన వివిధ రాష్ట్రాల భక్తులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 200 మంది భక్తులకు వాలంటరీ ద్వారా వైద్య సహాయం అందించడం జరిగిందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎం సి మెంబర్ దాసరి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్వర్ణాల చెరువులో రొట్టెలు మార్చుకునే సమయంలో కొంతమంది పిల్లలు తప్పిపోవడం, చిన్నచిన్న గాయాలు అవ్వడం, ఎండవేడికి అపస్మార్కంగా పడిపోవడం లాంటి వారిని గుర్తించి రెడ్ క్రాస్ కేంద్రమునకు తరలించి ప్రధమ చికిత్స అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.నవీన్, డా.శ్రీకాంత్, యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ డా.శ్రీరంజని, పిఎంపి, ఆర్ఎంపీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్ గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, షేక్ గౌస్ బాషా, ఆదురుపల్లి వెంకట సుబ్బయ్య, రెడ్ క్రాస్ మెంబర్ జాకబ్, శ్రీను, సందీప్ పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా ఆడ్ హాక్ కమిటీ కన్వీనర్ గా కుందోజు లవన్ కుమార్



స్వర్ణసాగరం డోర్నకల్ జులై 07

తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ ప్రోఫ్ఫెషనల్స్ అసోసియేషన్ వో.పా.మహబూబాబాద్ జిల్లా ఆడ్ హాక్ కమిటీ కన్వీనర్ గా కుందోజు లవన్ కుమార్ ను నియమిస్తూ సోమవారం వో.పా. రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణచారి, ప్రధాన సలహాదారుడు చోల్లేటి కృష్ణమాచారి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా లవన్ మాట్లాడుతూ జిల్లా వోపా అడ్ హాక్ కమిటీ కన్వీనర్ గా తనకు బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ఆఫీషియల్స్ & ప్రోఫ్ఫెషనల్స్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీ వేములవాడ ద్రోణాచరి కి, కో కన్వీనర్ విష్ణు వర్ధన్ కు ముఖ్యముగా ఈ పదవికి తనను సూచించిన వోపా ప్రధాన సలహాదారులు చోల్లేటి కృష్ణమాచారికి, కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకి అప్పగించిన బాధ్యతలు నిజాయితితో నిర్వర్తించి,విశ్వకర్మ జాతికి ఎల్లవేళలా తన సహాయసహకారాలు అందిస్తానని,కుల అభివృద్ధికి కష్టపడి పని చేస్తానని అన్నారు

# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 07

హుజూర్ నగర్ పట్టణంలోని ఎమ్ ఆర్ ఓ ఆఫీస్ ఎదుట ఎమ్ ఆర్ పి ఎస్ టి మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు మరువలేనివని,వారి జీవితాలు ఉద్యమం కోసం ప్రాణ త్యాగాలకైనా సిద్ధపడ్డారని వారి ఆశయాలను స్మరించుకుంటూ,వారి త్యాగాలను కొనియాడినారు.ఎన్నో సంవత్సరాల సుదీర్ఘ పోరాటానికి మద్దతుగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణకు సానుకూలంగా స్పందించి షమీమ్ అక్తర్ కమిషన్ ఏర్పాటుచేసి ఆ కమిషన్ చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని నియమించగా వారు న్యాయబద్ధంగా విచారణ చేసి రిజర్వేషన్ ఫలాలను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కినదని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ టి పట్టణ అధ్యక్షులు రెడపంగు రాము ఆధ్వర్యంలో మాదిగ కులవృత్తి అయిన చెప్పులు కుట్టే వారిని శాలువాతో ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ టి నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దపంగా కాటమయ్య మాదిగ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దె వెంకటేశ్వర్లు మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తాల సైదులు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు కస్తాల రవీంద్ర మాదిగ,మాదిగ జాతి నాయకులు యడవెల్లి వీరబాబు మాదిగ,పాముల నారాయణ మాదిగ, చింతిర్యాల నాగేంద్రబాబు మాదిగ,చింతిర్యాల వీరస్వామి మాదిగ,పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లా అభివృద్ధి పర్యవేక్షక కమిటీ సభ్యులకు సన్మానం



నెల్లూరు స్వర్ణసాగరం జూలై 7

నెల్లూరు జిల్లా సమన్వయ పర్యవేక్షక కమిటీలో సభ్యులుగా ఎంపికైన మారెళ్ల గురుప్రసాద్ , పొట్లూరి శ్రీనివాసులు గిరిజన సంఘాల ప్రతినిధులు చచ్చాల్ ప్రసాద్, దాసరి శరవణ, ఏందోటి సురేంద్ర, ఇండ్ల సురేంద్ర లు జయభారత్ హాస్పిటల్ నందు శాలువలు, పూల మొక్కలు అందించి ఘనంగా అభినందించి సత్కరించారు. జయభారత్ హాస్పిటల్ ద్వారా గిరిజనులకు ఉచిత వైద్యం తో పాటు, ఉచిత నేత్ర వైద్య శిభిరాలు నిర్వహణ, గుండె జబ్బులతో బాధలు పడుతున్న గిరిజనులకు చెన్నై లోని సూపర్ స్పెషల్ హాస్పిటల్ వారితో మాట్లాడి ఉచితంగా వైద్య సహాయం తో పాటు గిరిజన బాలబాలికలకు బాల సంస్కార కేంద్రాల ద్వారా విద్యా దానం అందిస్తున్న జయభారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురుప్రసాద్ , అదే విధంగా నిత్యము గిరిజన సంఘాలలో పర్యటనచేస్తూ గిరిజనుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న పొట్లూరి శ్రీనివాసులు కమిటీలో సభ్యులుగా నామినేట్ చేసిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి గిరిజన నేతలు ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేసినారు

# మహాజన సభకు ఒంగోలు బయలుదేరిన ఎం ఆర్ పి ఎస్ నేతలు



నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోఆర్డినేటర్ బెల్లంకొండ గోపి మాదిగ నాయకత్వంలో జులై 7 సోమవారం ఒంగోలులో ఎం ఆర్ పి ఎస్ జాతీయ వ్యవస్థాపకులు బ్రహ్మయ్య మాదిగ నాయకత్వం లో జరుగు మాదిగల మహా జనమేళ మహా సభకు కదిలిన ఎమ్మార్పీఎస్ పోరాట పటిమ నాయకులు నెల్లూరు రూరల్ మండలం నాయకులు మరియు జిల్లా నాయకులు ఆత్మకూరు నియోజకవర్గ జిల్లా నాయకులు అమ్మన బ్రోలు వెంకట్ మాదిగ జిల్లా కో కన్వీనర్ చేరుకూరు సొలమయ్య మాదిగ నెల్లూరు నగరం కన్వీనర్ గున్నా రవి మాదిగ నెల్లూరు రూరల్ మండలం నాయకులు బిరుదులు కిష్టయ్య మాదిగ తోటపల్లి గూడూరు మండలం ఇంచార్జి కుంచం పెంచలయ్య మాదిగ నాయకులు దండు శ్రీను 1. దండు శ్రీను 2 . డి నరేంద్ర మరియు రూరల్ మండలం మదరాజుగూడూరు లోని కార్యకర్తలు తాటిపర్తి శివ మాదిగ లేబురు వెంకటేశ్ మాదిగ తాటిపర్తి నాగరాజు రాపూరు వెంకటేశ్ బుదూరు రాముా బుదురు శ్రీనాథ దాసరి మురళీ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు జై మాదిగ జై జై మాదిగ జై బ్రహ్మయ్య మాదిగ అంటూ నినాదాలు చేశారు

# జూలై 9న జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



## సిఐటియు నేతల పిలుపు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 7

జూలై 9 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలనతోటపల్లి గూడూరు మండలం వెంకన్నపాలెం గ్రామంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు . సిపిఎం నేత ఈపూరు లక్ష్మయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని రొయ్యల ఫ్యాక్టరీలలో సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగిందని జూలై 9న స్వచ్ఛందంగా వారు ఫ్యాక్టరీలు దేశ వ్యాప్త సమ్మెను పాటించాలని కార్మికుల హక్కుల సాధన కోసం సిపిఎం పార్టీ సిఐటియు అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగు ఈ సమ్మె ని కార్మికులు జయప్రదం చేయాలని తోటపల్లి గూడూరు మండలంలోని వెంకన్నపాలెం వెళ్లే రోడ్డు దశాబ్ద కాలం నుంచి గుంతల మయంగా ఉందని వర్షాకాలం వస్తే అక్కడ నీరు నిలిచి ప్రజల ప్రయాణం కష్టతరంగా మారుతుందని శాంక్షన్ అయిన రోడ్డుని త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలని, ఇలా అన్ని గ్రామాలలో సిపిఎం పార్టీ సమస్యల మీద పనిచేస్తున్నదని ముఖ్యంగా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం నిరంతరం ఏదో ఒక కార్యక్రమం తీసుకొని పోరాడుతుందని అనేక ఇతర సమస్యలపై సిపిఎం పార్టీ పోరాడుతూనే ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులుమోచర్ల రాదయ్య, కందిపాటి రమణమ్మ అజ్మా, చింతా రామసుబ్బయ్య, చింతా శ్రవంత్,కుమార్ జడ్డా లెనిన్, నక్కల శీనయ్య మన్నెం శీనయ్య, ఆములూరు వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముల్లపూడి గిరిజన కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించాలి సిపిఐ



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి రూరల్ మండలం జింగిలిపాలెం పంచాయతీ ముళ్ళపూడి గిరిజన కాలనీ పేదలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని సిపిఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య మించల శివకుమార్ లు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు ముళ్ళపూడి యానాది కాలనీలో గత మూడు నెలలుగా త్రాగడానికి నీళ్లు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారని దాహం తీర్చుకోవడానికి పంట పొలాలకు అమర్చిన మోటర్లు వద్దకు వెళితే కాని నీళ్లు దొరకటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కాలనీలో 56 కుటుంబాలు జీవనం చేస్తున్నటువంటి కాలనీ పేదలు వారి పరిస్థితి ఆందోళనకారంగా ఉందన్నారు విద్యుత్ దీపాలు మురికి కాలవలు కూడా లేవని ఉపాధి కి పోవాలన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు కూడా చూపడం లేదని మండిపడ్డారు ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసిన పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని అభివృద్ధికి కూడా నోసుకోలేదని కనీసం అధికారులు కూడా కాలనీ ఎక్కడ అనే గుర్తుకు రావడం లేదని తెలియజేశారు సంబంధిత అధికారులు స్పందించి ముళ్ళపూడి గిరిజన కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టుతామని హెచ్చరించారు

# ఏపీ మాజీ సీఎం రాక సందర్భంగా బంగారుపాళ్యంలో మొదలైన హెలిప్యాడ్ పనులు





బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 7

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలో ఈనెల 9వ తేదిన మార్కెట్ యాడ్ నందు కూటమి ప్రభుత్వంలో దగాపడ్డ రైతులకు భరోసా కల్పించడానికి ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన నిమిత్తం హెలిపాడ్ కు కేటాయించిన స్థలంలో పనులు చురుగ్గా మొదలవుతున్నాయి. స్థల పరిశీలనలో భాగంగా జిల్లా వైఎస్ఆర్సిపి నేతలు ఇప్పటికే కునుకు శ్రమిస్తున్నారు. రైతులు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.జగన్మోహన్ రెడ్డి మాట చెబితే తప్పకుండా వస్తారని రైతులకు తెలుసు. అయినా ఇప్పటికే మామిడి రైతులు సగం పైగా నష్టపోయిన విషయం అందరికీ తెలుసు. ఇకపైన కూటమి ప్రభుత్వం మామిడి రైతుల పట్ల ఆలోచించాలని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే కిలో ధర రెండు రూపాయల నుండి జగన్మోహన్ రెడ్డి పర్యటన ఖరారు కావడంతో రెండు రోజులుగా మూడు రూపాయలు పలుకుతున్నది. జగన్మోహన్ రెడ్డి పర్యటన తర్వాత మరింత పెరిగే అవకాశం ఉంటుందని మామిడి రైతులు భావిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి పర్యటనతో ఒకవైపు మామిడి రైతులను ఆనందం వెదజల్లుతున్నట్టు తెలుస్తోంది.

# ఎస్ నాగరాజు రెడ్డి కుటుంబానికి... ఆనగంటి హరికృష్ణ పరామర్శ

వెదురుకుప్పం:( శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం (జూలై 7)



ఇటీవల వెదురు కుప్పం మండలం, పచ్చికాపల్లం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఏ డి సి ఆర్ టి సి లో పనిచేసిన పి మునిరత్నం రెడ్డి ఆకస్మికంగా మృతి చెందాడు. ఇందులో భాగంగా సోమవారం నాగరాజు రెడ్డి కుటుంబంలో విస్తరి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, మాజీమంత్రి, మాజీ ఉప శాసనసభపతి స్వర్గీయ గుమ్మడి కుతూహలమ్మ తనయుడు హరికృష్ణ, ప్రస్తుతం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడుగా, నియోజకవర్గంలో ప్రస్తుతం సమయం వచ్చినప్పుడు సీనియర్ నాయకులను కలుస్తూ ఉండడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆయనకు ఒక వర్గం వైఎస్ఆర్సిపిలో అనుకూలంగా ఉండడం ప్రస్తుతం నియోజకవర్గంలో చర్చనీయాసం అయింది. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి పేట ధనుంజయ రెడ్డి, తదితర వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనుల స్మశానం దారీ కబ్జా నుండి కాపాడండి..

తిరుపతి (శ్రీరంగరాజపురం) స్వర్ణ సాగరం (జూలై 7)



తిరుపతి జిల్లా, వెంకటగిరి రూరల్ మండలం, వల్లివేడు పంచాయతీకి చెందిన భూతపాల్యం గిరిజనులు సోమవారం తిరుపతి కలెక్టరేట్లో టి.జి.ఆర్.ఎస్ లో అర్జీ ఇవ్వడం జరిగింది.తరువాత జిల్లా ఇన్చార్జి రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ గారికి భూతపాల్యం గిరిజనులు , ఎస్.సీ.,ఎస్.టీ జిల్లా కార్యదర్శి వై.నందయ్య మాట్లాడుతూ,డెభైఐదు సంవత్సరాలుగా స్మశాన దారీ కలదు.ఆ స్మాసనాన్ని పక్కన ఉన్న భూమి రైతులు దారిని ఆక్రమించి కబ్జా చేశారు.గిరిజనుల స్మశానానికి పోవాలంటే దారి లేకుండా పోతున్నది.తక్షణమే భూతపాల్యం స్మశాన దారి సర్వే చేసి,తక్షణమే హద్దులు ఏర్పాటు చేయాలని కోరడమైనది.మంత్రి గారు స్పందించి భూత పాల్యం గిరిజనులకు స్మశాన దారి ఏర్పాటు చేసి,సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేస్తానని భూతపాళ్యం స్మశాన దారికి ఏర్పాటు చేయాలని తిరుపతి కలెక్టర్ డా.వేంకటేశ్వర గారికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గిరిజనలు సిద్ద రామయ్య,ముని సుబ్రమణ్యం, పి.సుబ్రమణ్యం ,పి.వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు.

# గాంధీయవాది రాయప్రోలు మృతికి సంతాపం

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 7

మండలంలోని పల్లిపాడు సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో గాంధీ ఆశ్రమానికి సేవలందించినటువంటి రావిప్రోలు.సుబ్రహ్మణ్యం గారి సంతాపదినం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రముఖ గాంధేయవాది, పల్లిపాడు గ్రామ వాసి. ఆ తర్వాత విశాఖ పట్నంలో స్థిరపడిన డా. రావిప్రోలు సుబ్రహ్మణ్యం 81 అస్వస్థతో ఆయన ఈ మధ్యకాలంలో స్వర్గస్తులైనారు.నెల్లూరుజిల్లా ఇందుకూరుపేటలోని పినాకిని గాంధీ ఆశ్రమంతో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉండేది. గాంధేయవాదాన్ని ఆయన ప్రచారం చేసేవారు. తన 78 ఏళ్ళ వయసులో కూడా ఆయనెంతో పట్టుదలతో 'పర్సప్షన్ ఆఫ్ స్టూడెంట్ యూత్ ఆన్ మహాత్మాగాంధీ-ఏ స్టడీ ఇన్ ఆంధ్ర యూనివర్శిటీ' అనే అంశంపై పీహెచ్ఎ పూర్తిచేసి, గాంధీజీ పట్ల తనకున్న శ్రద్ధాభక్తులు చాటుకున్నారు. పల్లిపాడు గ్రామంలో ఉన్నటువంటి మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమానికి ఒకప్పుడు కమిటీ మెంబర్ గాను ఆహ్వాన కమిటీ చైర్మన్ గానూ పని చేసినారు, అదేవిధంగా ఆయన యుక్త వయసులో ఉన్నప్పటి నుంచి మన గాంధీ ఆశ్రమానికి ఎనలేని కృషి చేశారు, ప్రముఖ సినీ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారిని గాంధీ ఆశ్రమానికి తీసుకువచ్చారు, సబర్మతి ఆశ్రమం మరియు ఉత్తర భారత దేశంలో ఉన్నటు వంటి ప్రముఖ గాంధీయవాదులను, అదేవిధంగా ప్రముఖులను గాంధీ ఆశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని, గాంధీ ఆశ్రమానికి ప్రతి సందర్భం లోనూ వారిని తీసుకొస్తుండేవారు. గాంధీ జయంతి మరియు వర్థంతి అనేక సభలను జయప్రదం చేసేవారు, అలాంటి ఉన్నత విలువలు కలిగిన మరియు గాంధీ ఆశ్రమం అభివృద్ధి గురించి నిరంతరం ఆలోచించే వ్యక్తి ఇంకా మన మధ్య లేరు అని అదేవిధంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ 2 నిమిషాలు మౌనం పాటించారు.



ఈ కార్యక్రమంలో పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం కో కన్వీనర్ నెల్లూరు రవీంద్ర రెడ్డి, ఆశ్రమ కమిటీ సభ్యులు, గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యులు జీవి రామిరెడ్డి, కందికటు.రాజేశ్వరి, గంపల మంజుల, గంట విజయశ్రీ, షేక్ అల్లాబక్షు, రెడ్ క్రా మాజీ చైర్మన్ ఏవి సుబ్రహ్మణ్యం గారు, మరియు రావిప్రోలు.సుబ్రహ్మణ్యం గారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు మరియు స్నేహితులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పని గంటలు పెంచుతూ జారీ చేసిన జీవో ని తక్షణమే రద్దు చేయాలి

## టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 07

కార్మిక చట్టాల పరిరక్షణకై కేంద్ర ప్రభుత్వంపై కార్మికుల సమ్మె దాడి ఈ పోరాటమని పరిశ్రమల యాజమాన్యం మీద కాదు ఈ నెల 9న జరిగే సమ్మెకు కార్మికులందరూ సహకరించవలసిందిగా టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల శీతల రోషపతి యాజమాన్యాన్ని కోరారు హుజూర్ నగర్ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులతో రోషపతి మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికులుగా గ్రామ పంచాయతీ నుండి మున్సిపల్ కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు గానే ఉన్నారని వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రభుత్వం ప్రకటించినా పర్మినెంట్ చేయలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల పక్షాన ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారులకు అండగా వాళ్ల లాభాల కోసం ఈ లేబర్ కోడ్ లు తీసుకురావడానికి 29 కార్మిక చట్టాల రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్పు చేసి కార్మికులకు అన్యాయం చేయడం సరైనది కాదని రోషపతి అన్నారు. తక్షణమే నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించాలని లేకుంటే దీని పర్వశానం రేపు జరగబోయే ప్రతి ఎన్నికల్లో చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం పని గంటల పెంచుతూ జీవో ని సరైనది కాదని తక్షణమే రద్దు చేయాలని టిఎన్టిసి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి నిరసన వ్యక్తంచేసినారు కేంద్ర ప్రభుత్వం బాటలోని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని కార్మికుల శ్రమ దోపిడీ చేయడానికి కట్టు బానిసలుగా మార్చి ప్రయత్నిస్తుందని ఆరోపించారు దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన ఐ ఎన్ టి యు సి కూడా ఈ పోరాటంలో ఉన్నదని ఈ విషయం దృష్టిలో పెట్టుకొని తక్షణమే పని గంటలు పెంచిన జిఓ ని రద్దు చేయాలని లేకుంటే దీని పర్వశానం రాష్ట్రంలో తప్పనిసరిగా మీకు ఓటు ద్వారా స్థానిక ఎన్నికల్లో కార్మిక పౌరుషం చూపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టి ఎన్ టి సి నాయకుడు గుండెబోయిన వెంకన్న యాదవ్ మున్సిపల్ వర్కర్ సీనియర్ అధ్యక్ష కార్యదర్శులు మెరుగ దుర్గారావు కష్టాల సైదులు రాం బాయ్ చంద్రకళ రాంబాబు శ్రీను రాయని గూడెం సైదులు తదితరులు పాల్గొన్నారు.




# నెల్లూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పలగాటి భాస్కర్ రెడ్డికి ఘన సన్మానం





కోట స్వర్ణ సాగరం జూలై 7

ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడిన తెలుగుదేశం పార్టీ కోట మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డిని కొప్పుపాడు గ్రామంలోని ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు పల్లి కొత్తపాలెం టిడిపి నాయకులు,అభిమానులు, కార్యకర్తలు బాణసంచా వేడుకలతో గజ పూలమాలను వేసి,శాలువాలు కప్పి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు నేదురుమల్లి హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మంచితనం,గౌరవ,విధేయతలకు నిలువెత్తు రూపం పలగాటి భాస్కర్ రెడ్డికి కోట మండల అధ్యక్షుడు పదవి వరించడం సంతోషదాయకమని అన్నారు.గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మంచి నైపుణ్యం,స్నేహభావం సేవా గుణం కలిగిన వ్యక్తి పలగాటి భాస్కర్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ కోట మండల అధ్యక్షులు పదవిని ఇవ్వడం హర్షినియమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమలో కట్టా శంకర్ రెడ్డి,నేదురుమల్లి హరి ప్రసాద్ రెడ్డి,గ్రామపార్టీ అధ్యక్షులుమంగర మురళి రెడ్డి,గూడూరు రమేష్ రెడ్డి,అల్లు జనార్ధన్ రెడ్డి,నేదురుమల్లి కిరణ్ కుమార్ రెడ్డి,నాయుడు,సుధీర్ రెడ్డి, నేదురుమల్లి,చంద్రా రెడ్డి,కందల రాధా కృష్ణా రెడ్డి,పి.వియస్.నారాయణ రావు,ఎంపీటీసీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నివాసం వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం



వెంకటగిరి జూలై:7,స్వర్ణసాగరం

అందరికీ నమస్కారం..... మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా రేపు అనగా 08-07-2025 మంగళవారం ఉదయం 9.00 గంటలకు లినేదురుమల్లి నివాసం నందు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం జరుగును. అనంతరం నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తో సమావేశం కార్యక్రమం ఉంది. కావున ఈ కార్యక్రమంలో అందరూ నాయకులు, కార్యకర్తలు మరియు నేదురుమల్లి అభిమానులు రావాల్సిందిగా కోరుచున్నాము.

# అందరితో కలిసి తొలి అడుగు టిడిపి యువనేత కళ్యాణ్ రెడ్డి



పెళ్లకూరు స్వర్ణ సాగరం జూలై 7.

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం మంగళవారం స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ తాళ్వాయిపాడు పెన్నేపల్లి శిరసనంబేడు తదితర గ్రామాల్లో చేపడుతున్నట్లు తెలుగుదేశం పార్టీ యువనేత, కె.ఆర్ ట్రస్ట్ అధినేత వేలూరు కళ్యాణ్ రెడ్డి వెల్లడించారు. మండలంలోని వివిధ ప్రాంతాలలో జరగబోవు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం దిగ్విజయం చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఒక ఏడాది పరిపాలన ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో జరిగే ఈకార్యక్రమాన్ని పార్టీ శ్రేణులంతా హాజరు కావాలని కోరారు.

# మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



నాగలాపురం -స్వర్ణ సాగరం జూలై 07:

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ న్యాయమ కమైన శంకర్ రెడ్డిను మర్యాదపూర్వగా కలిసి సన్మానించిన నాగలాపురం టౌన్ యువ నాయకుడు నరేంద్ర రెడ్డి,రాజశేఖర్ యాదవ్.

# విలీనం వద్దు ! మా ఊరు బడి మాకు ముద్దు!

**తక్షణం ప్రాథమిక పాఠశాలల విలీనం ప్రక్రియ నిలిపివేయాలి విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్**

**అభం శుభం తెలియని చిన్నారుల పట్ల ప్రమాదాలు సంభవిస్తే ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా?**

**తల్లిదండ్రుల కడుపు కోత మిగిల్చ వద్దంటూ ప్రభుత్వంపై తిరుగుబాటు**

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట జూలై :

సూళ్లూరుపేట,తడ,దొరవారిసత్రం మండల తల్లితండ్రులు పెద్ద ఎత్తున సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయంను సోమవారం ముట్టడించారు.రాష్ట్ర ప్రభుత్వం 9 రకాల పాఠశాలలను తక్షణం విలీనం చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.ఇందులో భాగంగా ప్రాథమిక పాఠశాలలను విలీనం చేస్తూ తీసుకున్న నిర్ణయానీ బడుగు,బలహీన వర్గాల పేద విద్యార్థులు బడికి దూరమయ్యే ప్రమాదంవుందని గ్రహించిన విద్యార్థుల తల్లిదండ్రులు,మన ఊరి బడినీ మనమే కాపాడుకుందామని నడుము బిగించిన.తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని తడ,దొరవారి సత్రం,సూళ్లూరుపేట మండలల గ్రామ ప్రజలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు వ్యతిరేకిస్తూ ఆందోళన బాటపట్టారు, నూకలపాళ్యం,అక్కంపేట, తడహరిజనవాడ, ఉచ్చురు,గోపాలరెడ్డి పాళ్యం,ఓబుళరెడ్డివారిపా ళ్యం, దొరవారిసత్రం,ఇతర గ్రామాలు 12 పంచాయితీల నుంచి భారీ ఎత్తున తల్లితండ్రులు,విద్యా కమిటీలు,గ్రామస్తులు మా ఊరి బడి కాపాడండి అంటూ నిరసన తెలుపుతూ సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయంకు చేరుకున్నారు.మా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మా ఊరి ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయవద్దంటూ అంటూ పెద్ద ఎత్తున సూళ్లూరుపేట ఆర్డిఓ కార్యాలయంను ముట్టడించి నిరసన తెలిప్యారు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి మాట్లాడుతూ,పాఠశాల విలీనం ప్రక్రియలో విద్యార్థులు బడికి దూరమయ్యే ప్రమాదంవుందిని వాపోయారు,అంతేకాక అభం శుభం తెలియని చిన్నారులకు రక్షణ కరువై జరగరాని ప్రమాదాలు సంభవించే ప్రమాదం లేకపోలేదు,ఓవైపు హైవేలు,కాలువలు,వంకలను దాటి చిన్నారులను దూర ప్రాంతాలకు తరలి వెళ్లే సమయాల్లో జరగరాని ప్రమాదాలు సంభవిస్తే ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా అంటూ తల్లితండ్రులుగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ కార్యాలయం ఎదుట ప్రశ్నిస్తూ ఆందోళనకు దిగారు.గత 24 రోజులుగా పాఠశాల బయట చిన్నారులు ఉంటున్నారు వారి భవిష్యత్తు పై ప్రభావం చూపే అవకాశంవుందని తక్షణమే జిల్లా ఉన్నత స్థాయి అధికారులు,విద్యాశాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు చిన్నారుల భవిష్యత్తును కాపాడి బడికి దగ్గర చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు మద్దతును అందించిన సీఐటీయూ మండల కార్యదర్శి లక్ష్మయ్య గ్రామీణ ప్రాంతాలలో వారి పిల్లలు భవిష్యత్తు పై ఆందోళనకు గురవుతున్న తల్లితండ్రులకు మనోధైర్యాన్ని అందించాల్సిన ప్రభుత్వం,పొట్టకూటికోసం రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబంలలో చిన్నారుల చదువు పై తల్లిదండ్రులకు మానసిక ఒత్తిడిలకు గురి చేయడం సమన్యాసం కాదంటూ ప్రసంగించారు,తల్లితండ్రులు అభిప్రాయాలను గౌరవించి ప్రభుత్వం మరియు అధికారులు పరిశీలించి పాఠశాల విలీనం ప్రక్రియను తక్షణం రద్దు చేయాలని కోరారు.రానున్న రోజుల్లో ప్రభుత్వం తగిన అమూల్యం చెల్లించుకోక తప్పదు అంటూ ప్రభుత్వానికి తెలుపుతూ సూళ్లూరుపేట ఆర్డిఓ కార్యాలయంల ఎదుట ఆందోళన చేపట్టారు, అనంతరం ఆర్డీవో కార్యాలయంలోని ఏవో రవికుమార్కు ఆర్జీను సమర్పించి ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరుతూ ఆందోళనను విరమించారు, ప్రభుత్వం తక్షణం స్పందించకపోతే రాష్ట్రస్థాయిలో ఆందోళనలు ,నిరసనలు చేపడతామని తల్లిదండ్రులు విద్యాశాఖ కమిటీలు తెలిప్యాయి, విద్యార్థి సంఘాలు ,సిఐటియు నేతలు,పాఠశాల విద్యా కమిటీ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమం

**అనాధ పిల్లలకు బిర్యానీ ప్యాకెట్లు,ప్లేట్లు పంపిణీ**

**కేఎ స్ ఆర్ ఫౌండేషన్ మరియు దిల్ యువసేన**

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 07

హుజూర్ నగర్ పట్టణంలోని ఎన్ఎస్పి జిప్సీ అనాధ ఆశ్రమం నందు కె ఎస్ ఆర్ ఫౌండేషన్ మరియు దిల్ యువసేన ఆధ్వర్యంలో దళిత నాయకుడు,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలకు బిర్యానీ ప్యాకెట్లు,ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది అనంతరం కె ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కస్తాల దిల్ మాట్లాడుతూ"పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దళితుల హక్కుల కోసం చేసిన పోరాటం శతాబ్దాల పాటు నిలిచే మార్గదర్శకమని ఆయన సేవా స్ఫూర్తిని అనుసరించి సోమవారం చిన్నారులకు సహాయపడటం ద్వారా తమకు ఆనందంగా ఉందన్నారు.సమాజంలో సేవా మనసుతో జీవించడం ఒక్క మనిషికి గౌరవమే కాదు సమాజానికి ఆశయమన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు,మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మేరిగ అశోక్, మీసాల వీరబాబు,పల్లె క్రాంతి గోపాల్ దాస్ కిరణ్,చింతిరాల సాయి,నవీన్ పాముల పండు, జాషువా,చంటి, పవన్ తదితరులు పాల్గొన్నారు.








# ప్రజా సమస్యలపై మంత్రి లోకేష్ కు వినతి పత్రం అందించిన జలీల్ అహ్మద్

కోట స్వర్ణసాగరం జులై 7





తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ నేతృత్వంతో కోట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.నారా లోకేష్ తో కోట మండలం కోట పట్టణంలోని ప్రజా సమస్యలను వివరించి పరిష్కరించవలసిందిగా షేక్ జలీల్ అహ్మద్ లోకేష్ ని కోరారు.నార్త్ గిరిజన కాలనీలో స్కూల్స్ మేర్జింగ్ వలన విద్యార్థులు దూర ప్రాంతాలు వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి మేరకు 3,4,5 తరగతులు తరలించవద్దని నారా లోకేష్ కి షేక్ జలీల్ అహ్మద్ వినత పత్రం అందజేశారు.అదేవిదంగా శ్యాంసుందరపురంలో సుమారు 1000 కుటుంబాలు వారికి ఓవర్ హెడ్ ట్యాంక్ దెబ్బతిని తీవ్రమైన నీటి సమస్య ఉన్నందున వారి సమస్యను పరిష్కరించి నూతన ట్యాంక్ నిర్మించవలసిందిగా కోరుతూ,బీసీ గురుకుల పాఠశాలలో వందలాది మంది విద్యార్థులకు ఉపయోగపడే అసంపూర్తిగా ఆగి ఉన్న భవన నిర్మాణాలను తిరిగి పునరా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని వినత పత్రం అందజేసారు.

ఈసందర్భంగా జలీల్ అహ్మద్ తెలియజేసిన సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని నారా లోకేష్ బాబు గారు హామీ ఇచ్చారని జలీల్ అహ్మద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు విభాగం కార్యదర్శి నెల్లూరు మోహన్ రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ మధు యాదవ్,ఎంపీటీసీ దారా సురేష్, షంషుద్దీన్,గూడూరు నియోజకవర్గ మైనార్టీ ఉపాధ్యక్షులు నౌషాద్ భాష, నాయబ్ రసూల్,గూడురు నియోజకవర్గ అధికార ప్రతినిధి తిరుమల శెట్టి కోటేశ్వరరావు,శ్రీధర్, అక్బర్ బాషా రెడ్డి,సిద్ధపరెడ్డి పోలమ్మ, తల్లం శ్రీనివాసులు,మీజూరు మధుబాబు,ముసునూరు మునిరాజా,సుహాసిని,నీలు,కోటి తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏర్పేడు బి సి హాస్టల్ ఆకస్మిక తనిఖీ



ఏర్పేడు స్వర్ణ సాగరం జులై 7

ఏర్పేడు మండల కేంద్రం లోని బి సి సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సోమవారం సాయంత్రం ఏడున్నర గంటలకు జిల్లా బి సి సంక్షేమ అధికారి భరత్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు తయారు చేసిన భోజనం, మెనూను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత విద్యార్థులకు తయారు చేసిన భోజనం తనే స్వయంగా వడ్డించ్చారు. వారితో పాటు విచ్చేసిన తిరుపతి సహాయ బి సి సంక్షేమ అధికారిణి జ్యోత్స్న, విద్యార్థులకు భోజనాలు వడ్డించ్చారు. ఆ తరువాత విద్యార్థులతో కలసి సహ పంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ క్రమశిక్షణ కలిగి, ప్రణాళికా బద్ధంగా, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని హితవు పలికారు. విద్యార్థులు వ్యక్తి గత ఆరోగ్య శుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలాలి సూచించారు. తదనంతరం వసతి గృహంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించి వసతి గృహ సంక్షేమ అధికారి పల్లా వేంకటేశ్వర్లుకు పలు సూచనలు చేశారు. జిల్లా బిసి సంక్షేమ అధికారితో పాటు సహాయ బి సి సంక్షేమ అధికారిణి జ్యోత్స్న, వసతి గృహ సంక్షేమ అధికారి పల్లా వేంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.....

# రాష్ట్ర వైఎస్ఆర్టియుసి కార్యదర్శిగా జేబిఆర్

స్వర్ణ సాగరం నాగలాపురం జులై-07:



వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఆశీసులతో,సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్ నూకతోటి రాజేష్ సహకారంతో సత్యవేడు నియోజకవర్గం నుండి రాష్ట్ర వైయస్సార్టియుసి సెక్రటరీగా నియమితులైన డా.బి.మునిరత్నం.ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ గతంలో నాగలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్గా,జిల్లా వైయస్సార్సీపి సెక్రెటరీగా పదవులు అనుభవించి ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో పదవి రావడం చాలా ఆనందంగా ఉందని సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

**మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవ వేడుకలు**

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 7

బంగారుపాళ్యం మండల పరిధిలోని కరిడివారిపల్లి గ్రామంలో సోమవారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం పురస్కరించుకుని ఎంఆర్పిఎస్ పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ ఉమాపతి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మొదటగా ఎమ్మార్పీఎస్ జెండాను చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు ముటుకూరు గోపాల్ మాదిగ ఆవిష్కరించి ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జాతికి చేస్తున్న సేవలను ఎమ్మార్పీస్ నాయకులు కొనియాడారు.వారు చేస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రధానం చేయడాన్ని అక్కడికి విచ్చేసిన వారు అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కులాలకు సమన్యాయం చేస్తూ ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అమ్ములు, రజిని, మునిరత్నం,చలపతి, ప్రవీణ్, శంకర్,శిరీష,పార్వతి, వాణి తదితరులు పాల్గొన్నారు

# న్యాయం కోసం జిల్లా ఎస్పీని కలిసిన దళిత నేత

పెళ్లకూరు స్వర్ణ సాగరం జూలై 7.

పెళ్లకూరు పోలీస్ స్టేషన్ సాక్షిగా, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోనే తెలుగుదేశం పార్టీ దళిత నేత యాగాన్ని బెన్నీపై పునబాక గ్రామానికి చెందిన కొందరు దాడికి పాల్పడిన ఘటనపై న్యాయం చేయాలంటూ సోమవారం గ్రీవెన్స్ డే లో జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. పునబాక తూర్పు కండ్రిక గ్రామానికి చెందిన గిరిజన వివాహిత అమాస దుర్గా పై దుష్ప్రచారం చేయడం వల్ల ఆమె ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన విషయమై నిందితులను శిక్షించాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితులతో కలిసి పెళ్లకూరు పోలీస్ స్టేషన్ కు చేరుకున్న దళితనేత యాగాన్ని బెన్నీపై అదే గ్రామానికి చెందిన కొందరు యువకులు పథకం ప్రకారం దాడి చేశారు. ఈవిషయమై బాధితుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ నామమాత్రపు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్న నిందితులను తక్షణమే వదిలివేయడంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది. అమాయకురాలైన గిరిజన మహిళ మృతికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వెళితే పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోనే దళితనేతపై దాడికి పాల్పడినప్పటికీ స్థానిక పోలీసులు స్పందించకపోవడం అన్యాయం అంటూ ఎస్పీ ముందు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ వద్ద దళితనేతపై దాడి చేసినప్పటికీ అదుపులోకి తీసుకున్న నిందితులను వదిలేయడం ఎంతవరకు సమంజసం అని జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించడం జరిగింది. ఈక్రమంలో గిరిజన కుటుంబానికి కూడా పూర్తిస్థాయిలో న్యాయం చేయకుండా నామమాత్రపు కేసు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నా పోలీసులు తీరుపై ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఆయన వెంట పలువురు దళిత నాయకులు ఉన్నారు.

# సబ్సిడీపై నాణ్యమైన విత్తనాలు...రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్**

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 07

ప్రజా ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న కందులు, మినుముల విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జక్కుల నరేందర్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న దృష్ట్యా సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై కందులు, మినుముల విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. విత్తన పంపిణీ సందర్భంగా జక్కుల నరేందర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సకాలంలో ప్రభుత్వ సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు రైతులకు అందిస్తోందని ఇది రైతు మేలు కోరే ప్రభుత్వమన్నారు. ఏడిఏ రవి నాయక్, ఎంఏఓ ప్రియతమ్ కుమార్,ఏఈఓలు రమ్య, పర్వీన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో మందకృష్ణ జన్మదిన వేడుకలు

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 07





మాదిగ జాతి దైవము పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్యశ్రీ మందకృష్ణ మాది గారి 60 వ పుట్టినరోజు సందర్భంగా మాదిగ జర్నలిస్టు ఫోరం ఎంజేఫ్ ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో దైద రవీందర్ (సూర్య దిశ ),మెరుగు భరత్,( తెలంగాణ పత్రిక,) పేర్ల వెంకటయ్య, (ఫైలం ఎడిటర్) బొంగరాల మట్టయ్య (మన తెలంగాణ),మంద లక్ష్మణ్, (నేటి సాక్షి,)ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. మందకృష్ణ మాదిగ గత 31 సంవత్సరాలుగా కని విని ఎరుగని రీతిలో మాదిగ జాతి కోసం పోరాటాలు చేసి మాదిగ జాతిని ముందు వరసలు పెట్టిన మహా నాయకుడు మందకృష్ణ మాదిగ అలాంటి వ్యక్తి జన్మదిన వేడుకలు జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# హైడ్రాతో రియల్ ఎస్టేట్ సర్వనాశనం

**ఎల్ ఆర్ ఎస్ నిబంధనలను సవరించాలి**

**పదివేల రూపాయలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి**

**ప్రభుత్వం నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయాలను నిర్మించాలి**

**తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

**తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు,**

**జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్**





స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 07

రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ నిబంధనలను సవరించి ప్రతి ఒక్కరూ ఎల్ఆర్ఎస్ చేయించుకునేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు, పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు లో జరిగిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు బఫర్ జోన్ ను 30 మీటర్ల నుండి 200 మీటర్ల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్ల ఎన్నో ఏళ్ల క్రితం స్థలాలు కొనుక్కున్న వాటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ పై పునర్ ఆలోచించి పాత నిబంధనలను కొనసాగిం చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ ప్రజలకు పెనుబారంగా మారిందని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. గతంలో ఆన్లైన్లో ప్లాట్ లకు ఎల్ ఆర్ ఎస్ కోసం 10,000 రూపాయలు చెల్లించిన నేడు ఆన్లైన్లో ఆప్షన్లు లేకపోవడంతో ఎంతోమంది తీవ్ర మనోవేదన గురవుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారుల తప్పిదం వల్లనే ఆన్లైన్ లో ప్రైవేటు భూములు కూడా నిషేధిత భూముల జాబితాలో రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీవోను సవరించాలని కోరారు. ప్రస్తుతం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆన్లైన్ లో సర్వర్ మోరాయిం చడంతో గంటల తరబడి ప్రజలకుఎదురు చూపులు తప్పడం లేదన్నారు. ప్రభుత్వం తీసుకున్న హైడ్రా నిర్ణయంతో రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారిగా కుప్పకూలి కుదైందని, రియల్ ఎస్టేట్ వ్యాపారం పై ఆధారపడ్డ ఎంతోమంది జీవితాలు అందాకారంలోకి నెట్టి వేయబడ్డాయినీ వాపోయారు. హైడ్రా వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యతరగతి ప్రజలు ప్లాట్లు కొనే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఒక ఎకరం లోపు వ్యవసాయేతర ఇండ్ల ప్లాట్లకు పట్టాదారు పాస్ పుస్తకాల మీద నాలా కన్వర్షన్ కింద రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు ప్రభుత్వం నూతన జీవో అమలు చేయాలి. అవసరమైతే ఎకరానికి 50,000 లేదా లక్ష రూపాయలు టాక్స్ కట్టించుకోనైనా ప్రభుత్వం వ్యవసాయేతర ఇండ్ల ప్లాట్లకు నాల కన్వెన్షన్ మీద రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు నూతన జీవో అమలు చేయాలి. అని పంతంగి వీరస్వామి గౌడ్ చెప్పుకొచ్చారు. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నూతన భవనాలు నిర్మించాలని అన్నారు. వెంటఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు మహంకాళి ప్రణీత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె బాబా, జిల్లా ఉపాధ్యక్షుడు, కోడి లింగయ్య, మద్దిరాల సతీష్, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్,పట్టణ గౌరవ రహదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు ఐతగాని మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి గిరీశం, పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షుడు పట్టేటీ కిరణ్,జిల్లా ఉపాధ్యక్షుడు కిషోర్ కుమార్,నరేష్ సారగండ్ల కోటేష్ రాపర్తి జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటగిరి మున్సిపాలిటీ 14వ వార్డు నందు సమస్యలకు పరిష్కారం లేదు... కౌన్సిలర్ ఆరి శంకరయ్య







వెంకటగిరి జూలై:7, స్వర్ణ సాగరం

తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపల్ 14 వ వార్డు కౌన్సిలర్ మరియు వెంకటగిరి నియోజకవర్గ వై.యస్. ఆర్.సి.పి. పార్టీ ఆర్.టి.ఐ. విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య ఈరోజు నేను వెంకటగిరి మున్సిపాలిటి పరిదిలో గల బొగ్గుల మిట్ట రాములవారి గుడి దగ్గర నీటి మోటర్ షాక్ కొడుతున్నది. మోటార్ తీసుకొని వెళ్ళిన మున్సిపాలిటి వారు ఇంతవరకు మోటార్ అమార్చలేదు, గెట్ వాల్ కూడా పనిచేయడంలేదు వాటిని వెంటనే బాగుచేసేందుకు చర్యలు తీసుకొనవలెను. బొగ్గులమిట్ట,ధర్మపురం,ధర్మపురం సాయిబాబా గుడి ప్రక్కన,కోర్టు సెంటర్,గుండు రమేష్ ఇంటి నుండి నరసింహారావు వీధి దగ్గర వాటర్ ట్యాంక్ వరకు, కోర్టు తూర్పు ప్రక్క గేట్,బందిలదొడ్డి వీధిలో అంగన్వాడి స్కూల్ ప్రక్క గల సైడ్ కాలువలు పూడి పోయి,మురుగునీరు రోడ్డు పైకి వస్తునది. మూడు నెలల నుండి అర్జీలు ఇస్తున్న పట్టించుకునే వారు లేరు.14వ వార్డులో సుమారుగా 25 వీధి దీపాలు మూడు నెలలుగా వెలగడం లేదు.వార్డు పరిశుభ్రత, తాగు నీటి అవసరాలు,వీధి దీపాలు వంటి కనీస అవసరాలు అందించడం మున్సిపాలిటీ కనీస బాధ్యత. ఈ సమస్యలు సంబందిత అధికారులు, చైర్పర్సన్, కమిషనర్, శానిటీ ఇన్స్పెక్టర్, ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ వారు పరిశీలించి తగుచర్యలు తీసుకొనవలసినడగా కోరుతున్నాను. వెంకటగిరి మున్సిపాలిటి సుధర్శన్ నగర్ సచివాలయంలో సోమవారం ప్రజా విజ్ఞప్తుల రోజు జరగడం జరిగినది . ఇందులో బాగంగా 14వ వార్డు కౌన్సిలర్ వెంకటగిరి నియోజకవర్గ వై.యస్. ఆర్.సి.పి. పార్టీ ఆర్.టి.ఐ. విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య ప్రజల దగ్గరనుండి అర్జీలు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ పోరాటాలు కొనసాగిస్తుంది



స్వర్ణ సాగరం డోర్నకల్ జులై 07

మానుకోట జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి అన్నారుకురవి మండల కేంద్రం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మూడవ మహాసభల తీర్మానాలను నూతన కమిటీని బి విజయ సారథి ప్రకటించారు బయ్యారంలో ఉక్కు పరిశ్రమ కొరివిని పర్యాటక ప్రాంతంగా ప్రకటించాలి రాంపురం హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి తొర్రూర్ లో ఏ టి ఓ కేంద్రాన్ని, సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం డోర్నకల్ నియోజకవర్గానికి సాగు నీరు అందించడం, నూతన మండలాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం, డోర్నకల్ డ్రైపోర్ట్ ఏర్పాటు, రెవెన్యూ డివిజన్ గా నటించాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

**నూతన సమితి ఎన్నిక**

జిల్లా కార్యదర్శిగా బి విజయ సారథి సారథి సహాయ కార్యదర్శులుగా నల్లు సుధాకర్ రెడ్డి, బి అజయ్ సారథిరెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులుగా కట్టెబోయిన శ్రీనివాస్ ,పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబ లక్ష్మి, పాండురంగాచారి రేషన్ పల్లి నవీన్ ,వరిపెల్లి వెంకన్న, నెల్లూరి నాగేశ్వరరావు లను,మరో 24 మంది కౌన్సిల్ సభ్యులను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సమావేశంలో నల్లు సుధాకర్ రెడ్డి బి అజయ్ సారథి రెడ్డి, నెల్లూరి నాగేశ్వరరావు, కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, మారగాని బాలకృష్ణ, తురక రమేష్, బుడమ వెంకన్న కన్నే వెంకన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# సౌత్ ఇండియా వెటరన్ ఫుట్ బాల్ టోర్నమెంట్ విజేత నెల్లూరు మాస్టర్ టీమ్




నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 7

చెన్నై లో జరిగిన సౌత్ ఇండియా వెటరన్ ఫుట్బాల్ టోర్నమెంట్ లో నెల్లూరు మాస్టర్ టీమ్ విజేతగా నిలిచి కప్ కైవసం చేసుకుంది.ఈ ఫుట్బాల్ టోర్నమెంట్ లో నెల్లూరు మాస్టర్ టీమ్,కేరళ,తమిళనాడు, కర్ణాటక టీమ్స్ పాల్గొన్నాయి. హోరాహోరై గా జరిగిన మ్యాచ్లో నెల్లూరు మాస్టర్ టీమ్ విజేతగా నిలిచి కప్ కైవసం చేసుకుంది.ఈ ఫుట్బాల్ టోర్నమెంట్ లో నాయుడుపేట కు చెందిన గోల్ కీపర్,ఫుట్ బాల్ కోచ్ సయ్యద్ గౌస్ భాష మంచి ప్రతిభ కనబరచి టీమ్ విజయానికి శ్రమించారు.ఈ సందర్భంగా విజేతగా నిలిచిన నెల్లూరు మాస్టర్ టీమ్ సభ్యులకు కు పలువురు పట్టణ ప్రముఖులు, క్రీడాభిమానులు అభినందనలు తెలియజేశారు.

# ఈనెల 9 న అఖిల భారత సమ్మెను విజయవంతం చేయండి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 7



ఈనెల 9 వ తేదీన అఖిల భారత సమ్మెను చిత్తూరు జిల్లా లోని గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు కే మధు జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందప్ప కోశాధికారి మల్లయ్యలు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రాష్ట్రంలోని పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ప్రభుత్వాలు జీతాలు ప్రకటిస్తున్న ఇంతవరకు పూర్తిగా అందలేదని అలాగే రాష్ట్రంలోని పంచాయతీ పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లాలోని పంచాయతీ పారిశుద్ధ కార్మికులు సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు

# సంక్షేమాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం



ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం జులై 07

సంక్షేమాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సోమవారం కనిగిరి మునిసిపాలిటి 7వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు పరిష్కరించి కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పధంలో నడిపిస్తున్నమన్నారు.సంవత్సర కాలంలో ప్రజలకు అందించిన అభివృద్ధి సంక్షేమంను కరపత్రాల ద్వారా ఇంటింటి వెళ్లి తెలియజేసి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని యాప్ లో నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు మౌళిక వసతులు కల్పిస్తా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం జులై 07

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం జడ్పీహెచ్ యస్ పాఠశాలలో మౌళిక వసతులు కల్పిస్థానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన పాఠశాలను సందర్శించ్చారు. అనంతరం విద్యార్థులతో సరదాగ మాట్లాడారు. పాఠశాలకు సంభందించిన సదుపాయాలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వసతులు తరగతి గధులను ఆటస్థలాన్ని మున్సిపాలిటీ గ్రాంట్స్ జడ్పీ గ్రాంట్స్ నుండి కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# "కుడితిపాలెంలో'సుపరిపాలన' ప్రచారం



ఉత్సాహంగా పాల్గొన్న యువజన నేత దొడ్ల

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 7

మండలంలోని కుడితిపాలెం లో సోమవారం కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల ప్రకారంబూత్ నంబర్ 275 పరిధిలో సుపరిపాలన ప్రభుత్వ విధానాలను ఇంటింటికి వివరించారు.బూత్ కన్వీనర్ పేదూరు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో యువజన నేత దొడ్ల మల్లికార్జునటిడిపి కార్యకర్తలు ప్రచారం జరిపారు. కూటమిపాలన ద్వారా ప్రజలకుసూపర్ సిక్స్ ద్వారా అందిస్తున్న పథకాలను వివరించారుఈ కార్యక్రమంలో 227బూత్ కన్వీనర్ వీరి ప్రవీణ్ కుమార్ బూదురు వెంకయ్య అరుణ కుమారి తెలుగుదేశం పార్టీఆడపడుచులు పాల్గొన్నారు

## బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ

## నియోజకవర్గం విశృత స్థాయి సమావేశం



### ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి స్వర్ణ సాగరం జులై 07

మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,జిల్లా పార్టీ నాయకులు అధ్యక్షతన,"బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ" కార్యక్రమ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం జయప్రదం చేయాలని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం కనిగిరి పట్టణంలోని పవిత్ర ఫంక్షన్ హెూల్ నందు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా జిల్లా రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరావు వైయస్ఆర్సీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు,దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ,ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి పాల్గొంటారు.కావున ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షులు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు,కో-ఆప్షన్ సభ్యులు, కౌన్సిల్లర్లు, సర్పంచులు మరియు రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గం,మండలం గ్రామ స్థాయి వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు,సోషల్ మీడియా సభ్యులు అభిమానులు తప్పకుండా హాజరు కావలసినదిగా ఆయన కోరడమైనది.

## అధికారులు విధులు పట్ల నిర్లక్ష్యం వీడకపోతే చర్యలు

కనిగిరి స్వర్ణ సాగరం జులై 07



ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టమ్ (మీ కోసం) కార్యక్రమం కనిగిరి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మీకోసం కార్యక్రమాన్ని తహసీల్దార్ రవి శంకర్ నిర్వహించారు.మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉండగా కేవలం గృహ నిర్మాణ ఉద్యానవన, ఐసీడీఎస్ అధికారులు హాజరుకావడంతో తహసీల్దార్ ఆగ్రహ వ్యక్తం చేశారు.విధులు పట్ల నిర్లక్ష్యం వీడాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కూటమి పాలన అభివృద్ధి పథంలో రాష్ట్రం







### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో

### ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

గుడిపాల స్వర్ణ సాగరం జులై 7

గుడిపాల మండలంలోని ఏడాది కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని, ఏపీ బ్రాండ్ కు పునర్ వైభవం తిరిగి వస్తోందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు వైకాపా ప్రభుత్వం ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని అంతః పాతాళానికి నెట్టేసి ఏపీ బ్రాండ్ ఇమేజ్ ని నాశనం చేసిందన్నారు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే గుడిపాల మండలంలోని నారగల్లు, ఏఎల్ పురం, వెంగమాంబపురం, 197 రామాపురం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లారు కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు, చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను ప్రతి ఇంటికి వెళ్లి అందించారు ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమాన్ని వివరిస్తూనే ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు తల్లికి వందనం నిధులు అందాయా దీపం 2.0 ఉచిత గ్యాస్ సిలిండర్ అందుతోందా నీటి సరఫరా సక్రమంగా జరుగుతోందా ఆరా తీశారు. ఏడాది కాలంలోనే గ్రామాల్లో సిమెంట్ రోడ్లు కాలువలో నిర్మించామని, రాబోయే నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేస్తామన్నారు కొత్తపల్లి హెచ్ డబ్ల్యు లో అంగన్వాడీ కేంద్రానికి బీరువా కావాలని విద్యార్థులు అడుగగా అందిస్తామన్నారు కార్యక్రమంలో భాగంగా నారగల్లు పంచాయతీలో శ్రీ వేల్మురుగన్ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు కార్యక్రమంలో చిత్తూరు నగర మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మండల తెదేపా నాయకులు సుబ్బానాయుడు, అనిల్, బాలాజీ నాయుడు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, గ్రామ పంచాయతీ కమిటీ సభ్యులు, ఉమ్మడి పార్టీల నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు

# సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ను పరిచయం చేసిన మంత్రి సత్య ప్రసాద్..

**తెలుగుదేశం పార్టీ ప్రోగ్రామింగ్**

**కోఆర్డినేటర్కు సత్యవేడులో ఘన సన్మానం**

**తెలుగు తమ్ముళ్ల జన సంద్రంలో దద్దరిల్లిన సత్యవేడు**

**పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..... కూరపాటి శంకర్ రెడ్డి**













స్వర్ణ సాగరం సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డిని తెలుగు తమ్ముళ్లకు పరిచయం చేసిన రెవెన్యూ మంత్రి మరియు జిల్లా పరిశీలకులు సత్య ప్రసాద్.... ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి కార్యక్రమాలలో అనేక రకాలుగా కుంటూ పడిందని ఇప్పుడిప్పుడే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పెడుతున్నామని ఈ కార్యక్రమంలో తెలిపారు. సోమవారం సత్యవేడు బేరిశెట్టి కళ్యాణమండపంలో నియోజకవర్గ పార్టీ కార్యక్రమాల సమన్వయకర్తగా నూతనంగా బాధ్యతలు చేపడుతున్న శంకర్ రెడ్డి పరిచయ కార్యక్రమం టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే హేమలత, టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్,డాక్టర్ శ్రీపతి బాబు తదితర హాజరయ్యారు. గత ప్రభుత్వంలో పరిపాలన అభివృద్ధి విచ్ఛిన్నమైందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రాన్ని నూతన టెక్నాలజీ తో అభివృద్ధి బాటలో నడుపుతున్నారని మంత్రి తెలిపారు.గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సెక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, ఇప్పటికే డీఎస్సీ,అన్న క్యాంటీన్లు,తల్లికి వందనం,ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు, ల్యాండ్ టైటిల్ చట్టం రద్దు వంటివి ఆమలు చేసామన్నారు.ఈ నేపథ్యంలో వచ్చే నెలలో మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఆటో డ్రైవర్లకు పదివేల రూపాయలు నగదు బదిలీ అమలకు రాబోతుందన్నారు. తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కొరకు పేదరిక నిర్మూలన కొరకు పయనిస్తుందని %స్త్ర% తెలిపారు. తామ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో అమలు చేసిన పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి ప్రచార సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.అయితే నియోజవర్గంలో తలెత్తిన కొన్ని ఇబ్బందుల వల్ల పార్టీ కార్యక్రమాలు సజావుగా సాగడానికి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్గా శంకర్ రెడ్డి నియమితులైనట్టు తెలిపారు. ఇక పై నియోజకవర్గం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు అందరూ కూడా కలిసికట్టుగా పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పార్టీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి పరుగులు పెట్టించడం ఖాయమన్నారు. శంకర్ రెడ్డికి అందరూ సహకరించి నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలన్నారు.

కొరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ నాపై నమ్మకం ఉంచి నన్ను తెలుగుదేశం నియోజకవర్గ పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా నియమించి నియోజకవర్గ ప్రధాన బాధ్యతలు అప్పగించినందుకు తెలుగుదేశం పార్టీ ప్రగతి పదంలో నడిపించడానికి కృషి చేస్తానన్నారు. మరియు పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు ఎలాంటి విభేదాలు లేకుండా సహకరించాలని తెలిపారు. ఏవైనా విభేదాలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని తెలిపారు. మంత్రితో పాటు తొలి అడుగు కరపత్రాలను ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పరమశివం,మాజీ ఎంపీపీ మస్తాన్,సతీష్ నాయుడు, కన్నయ్య నాయుడు,గిరి,టిడిపి మండల నాయకులు%జ% మురళి( చికెన్ చిన్న),శశి మోహన్ నాయుడు, సుందరరామిరెడ్డి,ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తల పలువురు తదితరులు పాల్గొన్నారు.



# దీర్ఘాయుష్మాన్ భవ.. రిలీజ్ డేట్ ఫిక్స్

కార్తీక్‌రాజు, నోయల్ ,మిస్తి చక్రవర్తి హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం "దీర్ఘాయుష్మాన్ భవ". ఈ సినిమాకు ఎం.పూర్ణానంద్ దర్శకత్వం వహించారు. త్రిపుర క్రియేషన్స్ పతాకంపై నిర్మాత వంకాయలపాటి మురళీకృష్ణ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రం ట్రైలర్, పాటలను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కె.ఎల్.దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ..'కొత్త నిర్మాతలకు చిత్ర పరిశ్రమ ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతూనే ఉంటుంది. అయితే కొత్త నిర్మాతలు చిత్ర పరిశ్రమ మీద కనీసం ఒక ఏడాది పాటు అవగాహన పెంచుకుని వస్తే బాగుంటుంది. దీనికి సంబంధించి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, ఛాంబర్ తరపున మేము ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇస్తూనే ఉన్నాం. పెద్ద, చిన్న సినిమాల సమస్యలు, సాధ్యాసాధ్యాల గురించి ఛాంబర్‌లో చర్చించబోతున్నాం. ఇక ఈ సినిమా విషయానికి వస్తే, మంచి అభిరుచితో, మంచి కాంబినేషన్ ఆర్టిస్టులతో ఈ సినిమా తీసినట్లు అనిపిస్తోంది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని ఆశిస్తున్నా" అని అన్నారు. నిర్మాత నట్టి కుమార్ మాట్లాడుతూ.. "చిన్న సినిమాల సమస్యలను తీర్చేందుకు ఇటు పరిశ్రమ, అటు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి. మల్టీ ప్లెక్స్‌ల్లో పేదవాడు సినిమా చూసే విధంగా ఆక్యుపెన్సీలో 20 శాతం టిక్కెట్ రేట్లను 75 రూపాయలుగా నిర్ణయించాలి. ఫామిలీ అంతా కూర్చుని హాయిగా చూసుకునేలా ఈ చిత్రం ఉంటుంది" అని అన్నారు. చిత్ర దర్శకుడు ఎం.పూర్ణానంద్ మాట్లాడుతూ.. "ఫ్యామిలీ ప్యాక్ చిత్రమిది. అందరినీ ఆహ్లాదపరిచే కామెడీ, ఉంది. సోసియో ఫాంటసీగా దీనిని మలిచాం" అని తెలిపారు. ఈ చిత్రంలో ఆమని, కాశీ విశ్వనాథ్, పృథ్వీరాజ్, సత్యం రాజేష్, గెటప్ శ్రీను , తాగుబోతు రమేష్, జె మిని సురేష్, నోయల్, గుండు సుదర్శన్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి వినోద్ సంగీతమందించారు. ఈ చిత్రం ఈనెల 11న థియేటర్లలో విడుదల కానుందని మేకర్స్ ప్రకటించారు.

# 'కుబేర'... ఇదే టాప్



ఈ రోజుల్లో కొత్త సినిమాల జోరంతా వీకెండ్ వరకే. పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సినిమాలు కూడా వారాంతం తర్వాత డల్ అయిపోతుంటాయి. ఇంకో వీకెండ్ వచ్చేసరికి మళ్లీ కొత్త సినిమాలు వస్తాయి. అవి లీడ్ తీసుకుంటాయి. ముందు వారం వచ్చిన సినిమా చల్లబడిపోతుంటుంది. ఐతే ఈ వీకెండ్లో మాత్రం భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. కొత్త సినిమాకు ఆక్యుపెన్సీలు అంతంతమాత్రంగా ఉన్నాయి. గత వారం వచ్చిన సినిమాకు కూడా స్పందన గొప్పగా లేదు. కానీ రెండు వారాల ముందు రిలీజైన సినిమానే లీడ్ తీసుకుంటుండడం విశేషం. ఆ చిత్రమే.. కుబేర. ఈ సినిమా రిలీజై రెండు వారాలు దాటినా.. బాక్సాఫీస్ దగ్గర ఇంకా స్ట్రాంగ్‌గా సాగుతోంది. వీక్ డేస్‌లో ఆక్యుపెన్సీలు పెద్దగా లేవు కానీ.. వీకెండ్ వచ్చేసరికి ధనుష్-నాగ్‌ల సినిమా ,రెండు తెలుగు రాష్ట్రాల్లోని మేజర్ సిటీస్‌లో మంచి ఆక్యుపెన్సీలతో నడుస్తోంది. ముఖ్యంగా మల్టీప్లెక్సుల్లో ఈ సినిమాకు స్పందన బాగుంది. ఈ వీకెండ్లో రిలీజైన 'తమ్ముడు' సినిమాకు పూర్తిగా నెగెటివ్ టాక్ తెచ్చుకోవడంతో తొలి రోజు నుంచే డల్లుగా నడుస్తోంది. శని, ఆదివారాల్లో వసూళ్లు ఆశాజనకంగా లేవు. సినిమా రిజల్ట్ ఏంటో అర్థమైపోయాక నిర్మాత దిల్ రాజు దీన్ని పుష్ చేయడానికి ప్రయత్నించట్లేదు. ఇక గత వారం రిలీజైన 'కన్నప్ప' తొలి వీకెండ్ తర్వాత బాగా డౌన్ అయిపోయింది. మళ్లీ ఆ సినిమా పుంజుకోలేదు. వీకెండ్ వచ్చాక కూడా 'కన్నప్ప' ఆక్యుపెన్సీల్లో పెద్దగా మార్పు కనిపించలేదు. ఈ రెండు చిత్రాలనూ వెనక్కి నెట్టి పాత చిత్రమైన 'కుబేర' లీడ్ తీసుకోవడం విశేషమే. ఐతే తమిళంలో మాత్రం 'కుబేర' తొలి వీకెండ్ తర్వాత వాషౌట్ అయిపోయింది. అక్కడ డిజాస్టర్ అయిన సినిమా.. తెలుగులో మాత్రం సూపర్ హిట్ రేంజిని అందుకుంది.



## రామాయణ' కోసం వారిద్దరికి భారీ రెమ్యునరేషన్

బాలీవుడ్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ' దంగల్ మూవీ దర్శకుడు నితీశ్ తివారీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో రాముడిగా బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా.. సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. అయితే, వారిద్దరి రెమ్యునరేషన్ గురించి పలు వార్తలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రం.. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగం విడుదల కానున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. రామాయణ చిత్రం రెండు భాగాలు కలిపి సుమారు రూ. 1600 కోట్లకు పైగా బడ్జెట్‌తో ెరకెక్కనుందని సమాచారం. విజువల్ వండర్‌గా రానున్న ఈ మూవీని రాకింగ్ స్టార్ యశ్ నిర్మాణ సంస్థ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్, అలాగే నమిత్ మల్హోత్రా నిర్మాణ సంస్థ ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ సంయుక్తంగా కలిసి ఈ మూవీని నిర్మిస్తున్నాయి. దేశంలోనే అత్యంత ఖరీదైన సినిమాగా 'రామాయణ' చరిత్ర సృష్టించింది. అయితే, ఈ సినిమాలో రాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్ రూ. 150 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు సమాచారం. రెండు భాగాలకు కలిపి ఈ మెత్తం తీసుకుంటున్నారని టాక్. సీతగా నటిస్తున్న సాయి పల్లవి రూ. 15 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు ఇండస్ట్రీలో ఒక వార్త వైరల్ అవుతుంది. రామాయణ సినిమాలో లంకాధిపతి రావణుడి పాత్రలో 'కేజీఎఫ్' ఫేమ్ యశ్ కనిపించనున్నారు. రవి దూబే (లక్ష్మణుడు), సన్నీ డియోల్ (ఆంజనేయుడు)గా కనిపించను న్నారు. వీరితో పాటు వివేక్ ఒబెరాయ్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా, కాజల్ అగర్వాల్, అరుణ్ గోవిల్, షీబా చద్దా వంటి సూపర్‌స్టార్స్ ఈ మూవీ కోసం పనిచేస్తున్నారు. ఓ



## ఈ వారంలో చిన్న చిత్రాలదే హవా..

### ఓటీటీ, థియేటర్‌లో సందడి చేయనున్న సినిమాలేంటి?

జులై రెండో వారంలో పెద్ద సినిమాలేవి విడుదల కాకపోతుండడంతో చిన్న సినిమాలు క్యూట్ కట్టాయి. ముందుగా ఈ వారం అందరి దృష్టిని ఆకర్షించిన చిత్రం ఆర్కే నాయుడు ది 100. 'మొగలిరేకులు' ఫేం సాగర్ ప్రధాన పాత్రలో రూపొందిన ఈ చిత్రం జులై 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.ఇక ఈ సినిమాకి పోటీగా యంగ్ హీరో సుహాస్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ డ్రామా ఓ భామ అయ్యో రామా చిత్రం కూడా జులై 11న థియేటర్స్‌లో సందడి చేయనుంది. ఇక గీతానంద్, మిత్రా శర్మ జంటగా నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ వర్జిన్ బాయ్స్ కూడా ఈ నెల 11న సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ ఇష్టపడే 'సూపర్ మ్యాన్' మూవీ ఈ నెల 11న ఇంగ్లీష్‌తో పాటు భారతీయ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలానే పుల్కిత్ దర్శకత్వంలో రాజ్ కుమార్ రావ్ ప్రధాన పాత్రలో నటించిన గ్యాంగ్ స్టర్ డ్రామా మాలిక్ చిత్రం కూడా ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఓటీటీల్లోకి వచ్చే మూవీస్/వెబ్ సిరీస్‌లు విషయానికి వస్తే.. జులై 8 - మూన్ వాక్ (మలయాళం మూవీ - జియో హాట్ స్టార్), కరాటే కిడ్ (అమెజాన్ ప్రైమ్ వీడియో), ది పొనీషియన్ స్కీమ్ (ప్రైమ్ వీడియో), ది అన్ హౌలీ ట్రినిటీ (అమెజాన్ ప్రైమ్ వీడియో), వాచ్ ది స్కైస్ (అమెజాన్ ప్రైమ్ వీడియో), భైరవం ( జీ5 తెలుగు), జులై 9 -బల్లార్డ్ (ఇంగ్లీష్ సిరీస్ - ప్రైమ్ వీడియో), రిఫార్మ్‌డ్ (జియో హాట్ స్టార్), అండర్ ఏ డార్క్ సన్ (వెబ్ సిరీస్ - నెట్ ఫ్లిక్స్), జియామ్ (నెట్ ఫ్లిక్స్) లో స్ట్రీమ్ కానున్నాయి. జులై 10 - 7 బియర్స్ (యానిమేటెడ్ సిరీస్ - నెట్ ఫ్లిక్స్), బ్రిక్ (నెట్ ఫ్లిక్స్), ఏ బ్రదర్ అండ్ సెవెన్ సిబ్లింగ్స్ (నెట్ ఫ్లిక్స్), జులై 11 - నరివెట్ట (సోనీ లివ్), ఆప్ జైసా కోయి (నెట్ ఫ్లిక్స్), కలియుగం (సన్ నెక్స్ట్), మిస్టర్ అండ్ మిస్ బ్యాచిలర్ (మనోరమ మ్యాక్స్), కర్కి (సన్ నెక్స్ట్), మిస్టర్ రాణి (లయన్స్ గేట్ ప్లే), స్పెషల్ ఓపీఎస్ (జియో హాట్ స్టార్), ఏ మోస్ట్ కాప్స్ (నెట్ ఫ్లిక్స్), ఫోర్ ఇయర్స్ లేటర్ (లయన్స్ గేట్ ప్లే), మేడ్ యాజ్ డెస్టినేషన్ వెడ్డింగ్ (నెట్ ఫ్లిక్స్), ది రియల్ హౌస్ వైవ్స్ ఆఫ్ ఆరెంజ్ కంట్రీ సీజన్ 9 (జియో హాట్ స్టార్), డ్రాప్ (ప్రైమ్ వీడియో), నోబు (ప్రైమ్ వీడియో), పేవ్‌మెంట్స్ , సావరిన్ (ప్రైమ్ వీడియో), జులై 13 - బ్యూరీడ్ ఇన్ ద బ్యాక్ యార్డ్ సీజన్ 6 (జియో హాట్ స్టార్) చిత్రాలు స్ట్రీమ్ కానున్నాయి.

## ఆ క్రికెటర్‌తో అనవసరంగా డేటింగ్ చేసా..

టాలీవుడ్ లో ఈ అమ్మడు ఓ హాట్ బ్యూటీ. తన అందంతో ఎంతో మంది కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చింది. హీరోయిన్ గా రాణిస్తూనే స్పెషల్ సాంగ్స్ తో అదరగొట్టింది. నిజానికి హీరోయిన్ గా కంటే స్పెషల్ సాంగ్స్ తోనే ఎక్కువ పాపులర్ అయ్యింది ఈ వయ్యారి భామ. కెరీర్ బిగినింగ్ లో ఈ చిన్నది పలు యాడ్స్ చేసి ప్రేక్షకులను మెప్పించింది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఈ బ్యూటీ ఇప్పుడు గ్లామర్ పాత్రలకే పరిమితం అయ్యింది ఈ చిన్నది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? స్టార్ హీరోలతో స్టెప్పులేసింది.. అలాగే స్టార్ క్రికెటర్స్ తో ఎఫైర్స్ పెట్టుకుంది ఈ భామ. తాజాగా ఆమె స్టార్ క్రికెటర్ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇంతకూ ఆ భామ ఎవరంటే.. రాయ్ లక్ష్మి 2005లో తమిళ చిత్రం "కర్క కసదర"తో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. అదే ఏడాది కన్నడ చిత్రం "వాల్మీకి" లో శివ రాజ్‌కుమార్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో "కంచనమాల కేబుల్ టీవీ" (2005), "నీలి మేఘం" (2012), "బలుపు" (2013) వంటి చిత్రాలలో నటించింది. అలాగే స్పెషల్ సాంగ్స్ లోనూ అదరగొట్టింది. పవన్ కళ్యాణ్, చిరంజీవి, బాలకృష్ణలాంటి స్టార్ హీరోలతో స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీ సినిమాల స్పీడ్ తగ్గించింది. నటి రాయ్ లక్ష్మీ మహేంద్ర సింగ్ ధోనితో తనకు గతంలో ఉన్న రిలేషన్‌షిప్ గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రాయ్ లక్ష్మీ ధోనితో తన సంబంధాన్ని "ఒక మచ్చ" గా అభివర్ణించింది. భవిష్యత్తులో తన పిల్లలు ఈ విషయం గురించి ప్రశ్నిస్తే తాను ఎలా సమాధానం చెప్పాలోనని ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే గతంలో ధోనితో తనకు సంబంధం ఉందని వచ్చిన వార్తలను తాజాగా తవ్వి తీస్తున్నారని, ఇంటర్నెట్‌లో ఈ విషయాలు ఇప్పటికీ వైరల్ అవుతున్నాయని రాయ్ లక్ష్మీ అసహనం వ్యక్తం చేసింది. ఈ పిచ్చి ప్రచారాన్ని దూరం పెట్టాలని కోరింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

